

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శనివారం | నవంబర్ 04 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే పేద ప్రజల అభివృద్ధి

- పథకాల పేరుతో కేసీఆర్ మోసం
- పరిగి అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి

8లో...



ఇంటోడు ఇంటోడే.. బయటోడు బయటోడే

- కాంగ్రెస్ అభ్యర్థి వలస పక్షి
- తాండూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్

6లో...



తొలిరోజు

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 12 దరఖాస్తులు
- కాంగ్రెస్ నుంచి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు
- కొడంగల్‌లో రేవంత్ తరఫున నామినేషన్ వేసిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

నామమాత్రంగా నామినేషన్లు

ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం ప్రారంభమైంది. తొలి రోజు నామినేషన్ల ప్రక్రియ సాదాసీదాగా కొనసాగింది. ప్రధాన పార్టీల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తులు ఎక్కువగా ఎవరు చేసుకోలేదు. కాంగ్రెస్ నుంచి మాత్రమే ముగ్గురు నామినేషన్లు దాఖాలు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొత్తం 12 మంది మాత్రమే మొదటి రోజు నామినేషన్లు వేశారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

2లో...



కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న ఆ పార్టీ నాయకులు

మీడియా సెల్ పరిశీలన



- కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు వినోద్ కుమార్ అహిర్వార్, ప్రియరంజన్ శ్రీవాస్తవ

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల మీడియా సెల్ పరిశీలన కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు వినోద్‌కుమార్ అహిర్వార్, ప్రియరంజన్ శ్రీవాస్తవ జిల్లా ఎన్నికల అధికారి భారతి హోలీకేరీతో కలిసి పరిశీలించారు. ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ 2010 వారణాసి బ్యాచ్‌కు చెందిన ప్రియరంజన్ శ్రీవాస్తవ, ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ 2012 బ్యాచ్ చెందిన వినోద్ కుమార్ అహిర్వార్‌లను భారత ఎన్నికల కమిషన్, రంగారెడ్డి జిల్లా జిల్లా ఎన్నికల వ్యవ పరిశీలకులుగా నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ తెలిపారు.

శుక్రవారం జిల్లాకు చేరుకున్న వ్యయ పరిశీలకులు ప్రియరంజన్ శ్రీవాస్తవ, వినోద్‌కుమార్ అహిర్వార్‌లకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి ఘనంగా స్వాగతం పలికారు.

హత్య కేసు ఛేధించిన పోలీసులు

- భార్యను బైక్‌పై నుంచి కింద పడేసి ప్రమాదకరంగా చిత్రీకరించే యత్నం చేసిన భర్త
- పోలీసులు విచారణలో నిజం వెల్లడి
- నిందితుడి అరెస్టు, రిమాండ్

8లో...



ఒంటరి పోరులో సత్తా చాటుతాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- బూర్జువాలను ఓడిస్తాం
- లౌకిక, ప్రజాసంత్ర శక్తులు కలిసి రావాలి
- చట్టసభల్లో దోపిడీ వర్గాల ఆధిపత్యం పెరిగింది
- 24 స్థానాల్లో పోటీ
- 17 స్థానాలను ప్రకటించాం
- మరో ఏడు స్థానాలను ప్రకటిస్తాం
- త్వరలోనే అభ్యర్థుల ఖరారు





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బూర్జవాలను ఓడించేందుకు ఒంటరి పోరులో సత్తా చాటుతామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. బూర్జవాలను ఓడిస్తామని చెప్పారు. లౌకిక ప్రజాతంత్ర శక్తులు కలిసి రావాలని కోరారు. చట్టసభల్లో దోపిడి వర్గాలదే ఆధిపత్యం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులో ప్రాతినిధ్యం లేని చట్టసభల్లో ప్రజా సమస్యలు చర్చకు రావడం

మిగతా 2లో...

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
- రౌడీ షీటర్లు సరిహద్దు చెక్ పోస్టుల దగ్గర గట్టి నిఘా
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్,ఎస్పీ

2లో...



పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ
- సెక్టోరల్ అధికారులకు ఆదేశాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హోలీకేరీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులతో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలకు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు వసతులు కల్పించాలని తెలిపారు. ఏ పోలింగ్ కేంద్రం వద్ద ఏమేమి వసతులకు ఆస్కారం ఉందో నివేదికలు సమర్పించాలన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ర్యాంపులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, పంచాయతీ ఇంజనీరింగ్ వారు వాటి ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌కు భారీ మెజారిటీ ఖాయం

- ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్

నవతెలంగాణ - శంషాబాద్



రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం ఆయన శంషాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర ఏండ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఏర్పాటైన రాష్ట్రంలో ఆ మూడు విషయాలను నెరవేర్చడంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం దారుణ పరిస్థితికి చేరుకుందన్నారు. లక్షల కోట్ల రూపాయలతో చేపట్టిన కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పరిపాలన పట్ల అసంతృప్తితో ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ నెల రోజుల్లో అధికారంలోకి వస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలు కపట నాటకాలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని కోరారు. నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచిన ప్రకాష్‌గౌడ్ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. ఆయన హయాంలో కళాశాలలు పాఠశాలలు అధ్వాన్న స్థితికి చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శంషాబాద్‌కు ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా తీసుకు రాలేదన్నారు. 60 గజాల ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు, రాజీవ్ గృహకల్ప ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పట్టించుకోకపోవడం వల్లనే నియోజకవర్గ అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ నుంచి సమర్థుడైన మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్‌ను అధిష్ఠానం అభ్యర్థిగా నిలబెట్టిందని అన్నారు. అతనికి స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

తొండుపల్లి ఫ్లైఓవర్ దగ్గర ట్రాఫిక్ సమస్య పరిష్కారం

- హైవే పరిశీలించిన అధికారులు
- వారం రోజుల్లో బీటీ రోడ్డు నిర్మాణం చేస్తామని హామీ

నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని తొండుపల్లి నేషనల్ హైవే-44 వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం కొన్ని నెలలుగా జరుగుతున్నది. అయితే ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా రోడ్డు ఇరువైపులా ఇరుకుగా మారడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. దీంతో పాటు దుమ్ము దూళి ఎగిరి పడుతున్నాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై శుక్రవారం నేషనల్ హైవే-44 జేఈ రంజిత్, కాంట్రాక్టర్ ముని రెడ్డిలను శంషాబాద్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీధర్‌కుమార్ ఫ్లై ఓవర్ నిర్మాణం వద్దకు పిలిపించారు. సమస్యకు గల కారణాలను వారికి తెలియజేశారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని సీఐ వారితో మాట్లాడారు. దీనికి స్పందించిన అధికారులు ఫ్లైఓవర్ ఇరువైపులా బీటీరోడ్డు నిర్మాణం వారం రోజుల్లో చేస్తామని హామీ ఇచ్చారు స్థానిక నాయకులు పి. ప్రవీణ్ గౌడ్, పి. శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



తొలిరోజు నామమాత్రంగా నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదటి రోజు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. రంగారెడ్డిలో ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు వేయగా.. వికారాబాద్ జిల్లాలో ఐదు మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఎక్కువగా మొదటి రోజు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు దాఖాలు చేశారు. కొండగల్ నియోజకవర్గం నుంచి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తరపున మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి నామినేషన్ వేశారు. వికారాబాద్ నియోజకవర్గంలో గడ్డం ప్రసాద్‌కుమార్ నామినేషన్ వేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జగదీశ్‌గౌడ్ నామినేషన్ వేశారు. ఇబ్రహీంపట్నం నుంచి స్వతంత్ర్య అభ్యర్థి నామినేషన్ దాఖాలు చేశారు. ఎల్‌బీనగర్ నుంచి ముగ్గురు స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్లు వేశారు. చేవెళ్ల నుంచి బీజేపీ అభ్యర్థి కేఎస్‌రత్నం నామినేషన్లు దాఖలు చేశారు. కల్వకుర్తి నుంచి స్వతంత్ర్య అభ్యర్థి నామినేషన్ చేసుకున్నారు.

తొలిరోజు అంతంతే..

తొలి రోజు నామినేషన్ల ప్రక్రియ నామమాత్రంగా కొనసాగింది. రాజకీయ పార్టీలు హడావిడి లేకుండా ఎలాంటి జనసమీకరణ లేకుండా సాధారణంగా ఆయా పార్టీల నాయకులు, స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

ఒంటరి పోరులో సత్తా చాటుతాం

(మొదటి పేజీ తరువాయి)

లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ఎన్నికల బరిలో నిలుస్తుందని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నం లోని పాషా-నరహరి స్మారక కేంద్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్‌తో కలిసి ఆయన హాజరై మాట్లాడారు.. గత మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు అధికార బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినట్టు చెప్పారు. కాంగ్రెస్‌కు ఎన్నికల్లో కలిసి పోయేందుకు వేచి చూశామన్నారు. ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కొలికి రాలేదన్నారు. ఆ పార్టీ తాము బలమున్న సీట్లను ఇచ్చేందుకు ముందుకు రావడం లేదన్నారు. బలహీనంగా ఉన్న సీట్లు ఇస్తామంటే ఎట్లా ఒప్పుకుంటామని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో ఒంటరి పోరు చేయాలని సీపీఐ(ఎం) నిర్ణయించిందని చెప్పారు. రాష్ట్రంలో బలమైన 24 స్థానాల్లో పోటీ చేసేందుకు నిర్ణయించినట్టు తెలిపారు. ఆ మేరకు మొదటి విడతలో 17 స్థానాలకు ప్రకటించామని, మరో ఏడు స్థానాల వరకు పోటీ చేయాలని పార్టీ నిర్ణయించిందని చెప్పారు. ఆ స్థానాన్ని కూడా ప్రకటించి ఉన్నామని చెప్పారు. సీపీఐ పోటీ చేసే స్థానాల్లో సీపీఐ(ఎం) మద్దతు ఇస్తుందని చెప్పారు. తాము పోటీ చేసే ప్రాంతాల్లో ఆ పార్టీ అభ్యర్థుల నిలబడబోరని తెలిపారు. ఇరు పార్టీల మధ్య చర్చలు జరగాల్సి ఉందని గుర్తు చేశారు. సీపీఐ, సీపీఐ(ఎం) రెండు పార్టీల అంగీకా రంతోనే ఎన్నికల యుద్ధ రంగంలోకి దిగనున్నమని చెప్పారు. మరోవైపు చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు. బూర్జువా, భూస్వామ్య శక్తుల ఆధిపత్యం పెరిగిందని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు చర్చలకు రావడం లేదన్నారు. ప్రజలను గాలికి వదిలేశారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు సీపీఐ(ఎం) ప్రత్యామ్నాయం కాబోతుందని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో ఎన్నికల బరిలో సీపీఐ(ఎం) నిలుస్తున్నందున పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల నాయకత్వంలోనే భూ పోరాటాలు, ప్రజా సమస్యలపై అనేక సమరశీల పోరాటాలు నిర్వహించామని చెప్పారు. తాము పోటీ చేయని ప్రాంతాల్లో లౌకిక శక్తులు, వామపక్ష భావాలు కలిగిన సామాజిక శక్తులకు మద్దతు ఇస్తామని చెప్పారు. చట్టసభల్లో కార్మిక ప్రజా సమస్యలను ప్రతిబింబించేందుకే ఎన్నికలను పక్షాలు ఆయుధంగా వాడుకుంటాయని చెప్పారు. ప్రజలను ప్రజా పోరాటాలనే కమ్యూనిస్టులు నమ్ముకున్నారని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో తిరుగులేని శక్తిగా ఉన్న సీపీఐ(ఎం)ను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్, యాదయ్య, జగదీష్, మధుసూదన్ రెడ్డి, కవిత, చంద్రమోహన్, శోభన్, జిల్లా కమిటీ సభ్యులు ఉన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ బీసీ సెల్ నర్కూడ అధ్యక్షులు లింగం నవీన్

నవతెలంగాణ - శంషాబాద్



రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ.ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించా లని మండల పరిధిలోని నర్కూడ గ్రామ బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు లింగం నవీన్ అన్నారు. శుక్రవారం ఆయన గ్రామంలో మీడియాతో మాట్లాడారు.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరాలంటే మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాలుగోసారీ విజయం సాధించాలని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ఏ చిన్న ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇస్తున్న నాయకుడని కొనియాడారు. పార్టీల కతీతంగా ఆయన ప్రజలతో మమేకమై ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గానికి వచ్చిన దళిత బంధు స్కీం మండలంలోని దళితులకు అందజేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దళిత బంధు రైతుబంధు రైతు బీమా, ఆసరా పెన్షన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలను ప్రజలకు అందించినట్టు తెలిపారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం సమపాళ్లల్లో అన్ని గ్రామాల ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వందల కోట్ల రూపాయలతో గ్రామాల అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధి దీపాలు ఆయన చేసిన కృషి వలనే వచ్చాయన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఆయనను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుం టామని అన్నారు. అందుకోసం కార్యకర్తలంతా సైనికుల్లా గ్రామగ్రామానా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల అశేష అభిమానంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈసారి కూడా నాలుగోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఓట్ల ముచ్చట్లు

మేలుకో ఇకనైనా..

ఎడతెరిపి లేని ఓట్ల వర్షం మొదలయ్యింది
ముక్కు మూసుకుని మరీ అడక్కునే
సమయం ఆసన్నమయింది
తెల్ల టోపీ దొరల ఉత్సాహం షురూ అయింది
మాటలు నేర్చిన పిట్టలు కదా
ప్రజలపై రెట్టలు వేయడం కష్టం కాదు
సవక ధరకే కొని పెడతారు టోపీలు
అధికారం దక్కాక అగరబత్తుల షికార్లు
బురద పూసుకొని ఆడుక్కుంటారు ఓటు కోసం
బజారు బజారు తిరిగి దండాలు పెడతారు
అవసరమైతే ఇంటి ముందు
ముగ్గు కూడా పెడతారు
బడిపిల్లలకు పుస్తకాలు ఇస్తారు
అమ్మలక్కలు పట్టు చీరలు పెడతారు
ఎలక్షన్ల సమయం దగ్గర పడితే
పరేషాన్ అయిపోతారు
ఎన్నెన్నో కబుర్లు చెప్తారు
జనాలను నమ్మించి జై కొట్టించుకుంటారు
రంగు నోటు చేతిలో పెడతారు
బాటిల్ మూత తెరుస్తారు
అమ్మా, అన్నా అంటూ అత్తరు పూస్తారు
అందలానికి వెళ్ళాక
అవసరం మీది అంటారు
ఇచ్చిన మాటలన్నీ ఉత్తి మూటలే
ఇంకుడు గుంతలో
నీళ్లైనా స్వచ్ఛంగా ఉంటాయి
ఇంకు పులుముకున్న వీరి నోర్లు రంగులు
మారుస్తూనే ఉంటాయి
నీ స్వతంత్రాన్ని మాటలకు అమ్ముకోకు
నీకున్న అవకాశాన్ని మత్తుకి అప్ప చెప్పకు
నీ వ్యక్తిత్వాన్ని అమ్మి నోటుకి లొంగిపోకు
ప్రశ్నించే గుణం నీలో ఉంటే
ప్రజాస్వామ్య పరిపాలన నీదే
మనకంటూ అధికారాలు వద్దు,
ఆడంబరాలు వద్దు
స్వేచ్ఛగా, స్వతంత్రంగా
మన పరిపాలన మనమే చేసుకుందాం
అధికారం చలాయించే వాడికి స్వస్తి చెప్దాం
ఓ ఓటరు మహాశయా
మేలుకో ఇకనైనా
నీ ఒక్క ఆలోచన ఎందరో
భవిష్యత్తు కార్యాచరణ..

- పోలగాని భాను తేజశ్రీ

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

నవతెలంగాణ-వికారాబాద్‌ప్రతినిధి

వికారాబాద్ జిల్లాలోని పరిగి, కొడంగల్, తాండూర్, వికారాబాద్ నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణరెడ్డి తెలియజేశారు. శుక్రవారం కలెక్టరేట్ లో కలెక్టర్ మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి నామినేషన్లు వేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తెలియజేశారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్టు తెలియజేశారు. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియపై అధికారులకు పూర్తి శిక్షణ ఇచ్చినట్టు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 1,133 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఓటింగ్ సమయంలో పోలింగ్ కేంద్రాల దగ్గర ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్వో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి అనుసంధానం చేసినట్టు తెలియజేశా రు. తొమ్మిది లక్షల 45 వేల మంది ఓటర్లు కలిగి ఉన్నారని అక్టోబర్ 31 నాటికి నమోదు చేసుకున్న వారి ఓటర్ల విచారణ పూర్తి అయితే మరికొన్ని పెరిగే అవకాశం ఉందని అన్నారు. మండల స్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఇప్పటివరకు కోటి 99 లక్షలు పైగా నగదు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఇప్పటివరకు ఎన్నికల సందర్భంగా మూడు కేసులు నమోదయ్యాయని వివరించారు. పూర్తి ఎన్నికల తనిఖీల్లో పట్టుబడిన నగదుకు సంబంధించి డాక్యుమెంట్ చూపించిన కారణం గా రూ.కోటి 19 లక్షలను తిరిగి లబ్దిదారులకు అందజేసినట్టు తెలియజేశారు.

జిల్లాలో 128 శాతం ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రంగారెడ్డి, కర్నాటక సరిహద్దుల్లో ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఇప్పటివరకు మూడు కంపెనీల కేంద్ర బలగాలు వచ్చాయని మరో వెయ్యి అదనపు ఫోర్సును పంపించాలని ఎన్నికల సంఘాన్ని కోరినట్టు తెలియజేశారు.

తెలంగాణలో కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం

- ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్‌దే ఘన విజయం
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి చింతక్రింది చక్రపాణి, టీడీపీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మంకు ఇందిరా



నవతెలంగాణ-మంచాల

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమని, ఇబ్రహీంపట్నంలో మళ్లీ బీఆర్ఎస్‌దే ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి ఇబ్రహీంపట్నం నియోజక వర్గ ఇన్‌చార్జి చింత క్రింది చక్రపాణి, తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ మంకు ఇందిరాలు తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేశారని, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభి వృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో తెలుగు దేశం నాయకులు మంగళారం రాములు, నల్ల నర్సింహ, మంగళారం శంకర్, చిత్రం గాలయ్య తడి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, మార్కె ట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ బుస్సు పుల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దండేటి కార్ రవి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి, నోముల సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు బత్తుల కరుణాకర్ రెడ్డి, గంట హనుమంతు, ఎస్ సెల్ మండలాధ్యక్షులు నల్ల ప్రభాకర్, నాయకులు పల్లాటి యాదగిరి, శ్రీనివాస్, సుధాకర్ ఉన్నారు.

హస్తం గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన తాళ్ళపల్లిగూడ బీజేపీ నాయకులు



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఓటర్లు అందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్ళపల్లిగూడ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మునికుంట్ల సంతోష్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీజేవైఎం మండల కార్యదర్శి రంగోలు నవీన్‌గౌడ్, నాయకులు నర్ర రమేష్ యాదవ్, మరో 20 మంది చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాస గణేష్, సుంకం రాజు, కంది నర్సింహ రెడ్డి, అవుశపురం అశోక్, కొత్తపల్లి సుధాకర్ తదితరులు ఉన్నారు.

చేతి గుర్తుకి ఓటేసి అభివృద్ధికి చేయూతనివ్వాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికి బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు

నవతెలంగాణ-మొయినాబాద్

చేతి గుర్తుకి ఓటేసి అభివృద్ధికి చేయూతనివ్వాలని చెవేళ్ళ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం మండలంలోని తోలుకట్ట, ఎత్బార్పల్లి, నక్కలపల్లి కేతిరెడ్డిపల్లి, కంచు మోహన్‌గూడా చాకలిగూడ వెంకటాపూర్ శ్రీరామనగర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటేసి అభివృద్ధికి చేయూతనివ్వాలన్నారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలోనూ కుటుంబ పాలనను బొంద పెట్టాలని, నియోజకవర్గాన్ని దోచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. గత పదిహేను ఏండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి రాష్ట్రానికి చేసేది ఏమీ లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు షాబాద్ దర్శన్, మండల అధ్యక్షుడు మణయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సభావత్ కృష్ణానాయక్



నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ మండలాధ్యక్షులు సభావత్ కృష్ణానాయక్ అన్నారు. శుక్రవారం కందుకూరు మండలంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వార్డు మెంబర్ సిద్దేశ్వర్‌గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు, పాండు రంగారెడ్డి, రవీందర్, సభావత్ నరేందర్, రవి, శంకర్, సంతోష్, గంగాధర్ రెడ్డి, మొనగాల రమేష్, నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, మల్లేష్, పసుపుల్ల శ్రీశైలం యాదవ్, మధుసూదన్ రెడ్డి, నాదమయ్య, కమాల్, సంగమం రామచంద్రయ్య, పాండు యాదవ్, దర్శన్, చిన్న రామయ్య కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కందుకూరు మండల తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పున్న భిక్షపతి శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో ఆయనతో పాటు ఆయన అనుచరులు చేరినట్టు మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి, నాయకులు కొంతం జంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్ గంగాపురం వెంకట్ రెడ్డి, అమరేందర్‌రెడ్డి, మాదారం, రమేష్ గౌడ్, బీజేపీ మండలాధ్యక్షులు ఆనెగౌని అశోక్‌గౌడ్, గూడూర్ ఎంపీటీసీ ఎల్లా రెడ్డి, ఎంపీటీసీ వరికుప్పల బాలరాజు, తిమ్మాపురం గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కందుకూరు

అనుమానాస్పదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మంచాల



మంచాల గ్రామంలో మంచి నీళ్ళ బావి దగ్గర ఇస్లావత్ ఉపేందర్ అనుమానాస్పదంగా శుక్రవారం మృతి చెందాడు. మంచాల సీఐ కాశీవిశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా చందంపేట మండలంలోని లేపడతండాలోని లంబాడా బీరప్ప కాలనీలోని ఇస్లావత్ ఉపేందర్(30). వృత్తిరీత్యా టెంట్ హౌస్ పనులు చేస్తాడు. ఈయన తాగుడుకు బానిసైయ్యాడు. అప్పుడప్పుడు అతనికి ఫిట్స్ కూడా వస్తుంది.మంచాల గ్రామంలోని మంచి నీళ్ల బావి సమీపంలో మృతి చెంది ఉండటంతో పలువురు పోలీసులకు తెలియజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

రంగారెడ్డి

శనివారం | నవంబర్ 04 2023 | www.navatelangana.com

వధువు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత



నవతెలంగాణ-మొయినాబాద్

రెడ్డిపల్లి గ్రామంలోని చాకలి బుచ్చయ్య రాములమ్మ కుమార్తె ప్రవళిక వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశామని ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షులు మోర శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి కీర్తిశేషులు మోర శంకరయ్య జ్ఞాపకార్థం గ్రామంలో జరిగే వివాహాలకు పుస్తెమెట్టలను అందజేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మేము కూడా మీతోనే

- మీ అడుగులో అడుగై అండగా ఉంటామని బీఆర్ఎస్‌లో చేరిన అగ్గనూర్ యువత
- కండువా కప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి



నవతెలంగాణ-యాలాల

యాలాల మండలంలోని అగ్గనూరు గ్రామానికి చెందిన యువత జయహో.. జై రోహిత్ అన్న, మేము కూడా నీ అడుగులో..అడుగై ఉంటామనీ, ముక్త కంఠంతో పైలట్‌కు అండగా ఉంటామని ముందుకు వచ్చారు. శుక్రవారం పెద్ద ఎత్తున అగ్గనూరు యువకులు బీఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. వారందరికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ..తాండూరు అభివృద్ధి తనతోనే సాధ్యమని ప్రజలు, యువత, తెలుసుకుని బీఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. తాండూరులో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇంకా ఇంతకుమించి రెట్టింపు చేరికలు ఉంటాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రజలు అభివృద్ధి వైపే అడుగులు వేస్తున్నారని, మాయమాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. జడ్పీటీసీ సభ్యులు ప్రమోదిని దేవి, రాష్ట్ర బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి కరణం పురుషోత్తమరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సి.రవీందర్ రెడ్డి, అగ్గనూర్ సర్పంచ్ భీమప్ప, మహిళా కన్వీనర్ శకుంతల, యువ నాయకులు మహేష్ రెడ్డి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

- మరోసారి భారీ మెజారిటీతో గెలవబోతున్నాం
- ఆగం కాకండి వచ్చేయండి నేనున్నా మీకు
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావద్దని నేను మీకు అండగా ఉంటానని హామీనిచ్చారు. మరోసారి తాను భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

‘హస్తం’కు చేవెళ్ల కలిసొచ్చేనా?

- సెంటిమెంట్ నియోజకవర్గం చేవెళ్లకు హస్తంకు విడదీయరాన్ని బంధం
- ఈసారి గెలుపునకు తీవ్ర వ్యూహారచన
- దూకుడు మీదున్న కాంగ్రెస్ క్యాడర్
- మరోసారి గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల అంటేనే గుర్తుకు వచ్చేది పట్లోళ్ల ఫ్యామిలీ ఈ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు వీరి కుటుంబమే గెలుపొందింది. నాలుగుసార్లు పట్లోళ్ల ఇంద్రారెడ్డి, రెండు సార్లు సబితాఇంద్రారెడ్డి ఇక్కడి నుంచి విజయం సాధించారు. దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు ఈ సెగ్మెంట్‌ను ఏలారు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి మొత్తం 14 సార్లు ఎన్నికలు జరగా ఏడుసార్లు కాంగ్రెస్ విజయబాట ఎగురవేసింది. చేవెళ్ల చెల్లెమ్మగా పిలుచుకునే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇక్కడి నుంచి పాదయాత్రకు ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. అయితే మహేశ్వరం సిగ్మెంట్‌కు షిఫ్ట్ కావడం ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరడంతో రాజకీయ పరిణామాలు మారాయి. చేవెళ్లలో హస్తానికి బలమైన కేడర్ ఉన్న ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైన ఇక్కడ నుంచి గులాబీ విజయం సాధిస్తూ వస్తున్నది. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్ భావిస్తుండగా ఈసారి ఎలాగైనా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పార్టీ వ్యూహాలు రూపొందిస్తున్నాయి. దీంతో ఈసారి చేవెళ్లలో కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య పోటీ ఆసక్తికరంగా మారుతోంది. రంగారెడ్డి జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చేవెళ్ల ఒకటి 1962లో నియోజకవర్గంగా ఏర్పాటు అయింది. ప్రస్తుతం ఈ ఎన్నికల చర్చలు నిరుస్తున్నాయి. ఇది కాంగ్రెస్‌కు సెంటిమెంట్‌గా ఉండే నియోజకవర్గం కావడం విశేషం. కాంగ్రెస్ నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇక్కడి నుంచి ఇచ్చాపురం వరకు పాదయాత్ర చేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. అందుకే ఇక్కడ కాంగ్రెస్‌కు ఎక్కువగా పట్టుంది. 2014లో రాష్ట్రమంతటా బీఆర్ఎస్ అవా ఉంటే చేవెళ్లలో మాత్రం కాంగ్రెస్ గెలిచింది. 2018 మాత్రం కాంగ్రెస్ ఓడిపోయింది. 2023లో ఎలాగైనా గెలవాలని బలంగా చూస్తున్నది. చేవెళ్ల నియోజకవర్గంలో చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్‌పల్లి, నవపేట్ మండలాలు ఉన్నాయి. మొత్తం 253,972 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నియోజకవర్గంలో ఏడుసార్లు కాంగ్రెస్, నాలుగు సార్లు టీడీపీ, ఒకసారి స్వతంత్ర అభ్యర్థి, మరోసారి జనతా పార్టీ ఒకే ఒకసారి బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కే పట్టు ఎక్కువ. నిజానికి చేవెళ్ల నియోజకవర్గానికి కాంగ్రెస్‌కు విడదీయరాని బంధం ఉంది. ఈ ప్రాంతంలో మాజీ హోం మంత్రి దివంగత ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీని గెలుస్తూ వస్తున్నది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా ఇక్కడి నుంచి పాదయాత్ర మొదలుపెట్టి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. అప్పటికి నుంచి కాంగ్రెస్ ఏ కార్యక్రమం మొదలు పెట్టాలనుకున్న చేవెళ్ల నుంచి షురూ చేస్తున్నది. 2014 ఉద్యమం సమయంలో రాష్ట్రమంతటా బీఆర్ఎస్ హవా నడుస్తుంటే చేవెళ్లలో మాత్రం కాంగ్రెస్ గెలిచింది. 2018లో కాంగ్రెస్ ఓడిపోవడంతో 2023లో ఎలాగైనా గెలవాలని చూస్తున్నది. కాగా ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మంచి పట్టుంది.

బీఆర్ఎస్ పరిస్థితి ఏంటి?

ప్రస్తుతం చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. జిల్లాను శాసిస్తున్న మంత్రి సబిత ఇంద్రారెడ్డి, మంత్రి మహేందర్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో క్యాడర్ ఉండటం వారు కూడా బీఆర్ఎస్‌లోనే ఉండటంతో ఆ పార్టీ కూడా బలంగానే ఉంది. యాదయ్య ఇప్పటికే రెండు సార్లు గెలిచి నియోజకవర్గంలో తన మార్కు చూపించారు. దీంతో మూడోసారి కూడా గెలవాలని చూస్తున్నారు. చేవెళ్ల సీటు కాంగ్రెస్ ఎందుకంత ప్రెస్టేజ్‌గా తీసుకుంటుంది. చేవెళ్ల నియోజకవర్గంలో ఇప్పటికి ఏడుసార్లు కాంగ్రెస్ గెలిచింది గ్రామాల్లో కేడర్ బలంగా ఉంది. 2014లో కాంగ్రెస్ నుంచి గెలిచిన యాదయ్య ఇక్కడి ఓట్లను కాదని బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. 2018లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో 2023లో సెంటిమెంటుగా ఉన్న చేవెళ్ల సీటు గెలవాలని అధిష్టానం సవాల్‌గా తీసుకుంటుంది. ఈ క్రమంలో గెలుపునకు కావాల్సిన వివరణ చేస్తున్నట్టు సమాచారం.

చేవెళ్ల సెంటిమెంట్‌గా భావిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం

చేవెళ్ల సెంటిమెంటుగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్. రత్నం భావిస్తున్నారు. దివంగత ఇంద్రారెడ్డి తన గురువు ఉద్యమాలకు ఊపిరి పోసారని కేఎస్. రత్నం బీజేపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో దిగారు. గతంలో ఆయన టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత కాంగ్రెస్‌లో చేరి కాలే యాదయ్యతో పోటీపడి ఓడిపోయారు. తర్వాత బీఆర్ఎస్ పార్టీలకు వెళ్లిపోయాడు. బీఆర్ఎస్‌లో చేవెళ్ల నుంచి టికెట్టు కోసం ఆశించి బంగపడి చివరకు ఎలాగైనా చేవెళ్లగడ్డపై పోటీ చేయాలని నిర్ణయించుకొని బిజెపి పార్టీలో చేరి టికెట్ దక్కించుకున్నాడు. ఇప్పుడు మూడు పార్టీల అభ్యర్థులు రంగంలో నిలిచారు. చేవెళ్ల గడ్డపై గెలిచేది ఎవరోనని డిసెంబర్ మూడో తేదీ వరకు వేచి చూడాల్సి వస్తుంది.

సబితమ్మకు ఓటేద్దాం కారును గెలిపిద్దాం

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మెన్ సురసాని సురేందర్ రెడ్డి





నవతెలంగాణ-కందుకూరు

‘సబితమ్మకు ఓటు వేద్దాం-కారును గెలిపిద్దాం’అని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మెన్ సురసాని సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు మండల నేదునూరు గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన మాన్యగూడ గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబిత ఇంద్రారెడ్డి గెలిపించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. మంత్రి సబితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం అనంతరం కందుకూరు మండల ఆకుల మైలారం, తిమ్మాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సబితమ్మ కందుకూర్ నుంచి అత్యధిక మెజారిటీతో గెలుపు పొందే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ డి. చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీనరసింహా రెడ్డి, సర్పంచులు, గంగాపురం గోపాల్‌రెడ్డి, కలమ్మరాజు, మంద సాయిలు, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనథ్ రెడ్డి, పట్నాల ఈశ్వర్ గౌడ్, రైతు విభాగం అధ్యక్షులు సోలిపేట అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాది రెడ్డి, రూప్‌చందర్, మాజీ ఎంపీటీసీలు బాలయ్య, వెంకటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, ఢిల్లీ శ్రీధర్, గ్రామ శాఖ అధ్యక్షులు మనోహర్, నర్సింహా, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, శంకర్, జైపాల్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
శనివారం | నవంబర్ 04 2023 | www.navatelangana.com

ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులుగా కటక్కం శివకుమార్ గుప్తా ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-కోడంగల్

వికారాబాద్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ శుక్రవారం కొడంగల్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మహాసభ కార్యదర్శి పరిశీలకులు 'అర్థం లక్ష్మయ్య, ఎన్నికల అధికారి పెంటపాటి శ్రీనివాస్ పర్యవేక్షణలో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కోడంగల్‌కు చెందిన కట్కం శివ కుమార్ గుప్త ఆధ్వర్యంలో మా హాసభ నిర్వహించారు. వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, తాండూరు, కోడంగల్ ప్రాంతాల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు బాలేశ్వరీ గుప్తా మాట్లాడుతూ గతంలో జిల్లా అధ్యక్ష పదవిని పరిగికి కేటాయించడం జరిగిందన్నారు. ఈ రెండు సంవత్సారాలకు గాను కోడంగల్ ప్రాంతానికి జిల్లా అధ్యక్ష పదవిని కేటాయించి జిల్లాలోని అన్ని ప్రాంతాల వారికి అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఆకు తోట సత్యనారాయణ, కార్యదర్శి పెంటపాటి శ్రీనివాస్, తాండూరు అధ్యక్షులు కలుకం వీరేందర్, వికారాబాద్ అధ్యక్షులు మాలె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసే అభ్యర్థులు నియమాలు పాటించాలి

- సరైన పత్రాలతో నామినేషన్లు దాఖలు చేయాలి
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్

నవతెలంగాణ-కొడంగల్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాల నియమావళిని పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్ అన్నారు. కోడంగల్‌లోని మండల తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోడంగల్ నియోజకవర్గం పోలీస్ స్టేషన్ 72లో మొత్తం ఓటర్లు రెండు లక్షల 30 వేల251 నమోదయ్యాయని అన్నారు. నామినేషన్ దాఖలు ప్రారంభం కావడంతో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలు తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్‌లో నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థి నామినేషన్ ఫారం 2బి తో పాటు అఫిటవిట్ ఫామ్ 26 తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీ ద్వారా అభ్యర్థిని ఏర్పాటు చేస్తే పామ్ ఎ, ఫామ్ బి ఇవ్వాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలైతే కుల ధ్రువీకరణ పత్రం పెడితే రూ.5 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలన్నారు. స్టాంప్ ఫోటోలతో పాటు 8 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు ఇవ్వాలన్నారు. ఎన్నికల ఖర్చు కోసం ఒక రోజు ముందు తీసుకున్న బ్యాంకు పాస్ బుక్ ఇవ్వాలన్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఓటర్గ నమోదై ఉంటే ఈఆర్వో అట్టాచ్ చేసి కాపీ ఇవ్వాలన్నారు. అభ్యర్థి ఎలక్షన్ ఏజెంట్‌ను నియమించుకుంటే ఫార్మ్ ఎయిట్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేస్తున్న సమయంలో అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థి వాహనంతో పాటు మరో రెండు వాహనాలకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. ఇతరులు నామినేషన్ సెంటర్‌కు వంద మీటర్ల దూరంలో ఉండాలన్నారు, 80 సంవత్సరాలు నిండిన ఓటర్లకు ఫామ్ డి తో ఇంటి దగ్గరనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామన్నారు. స్వాతంత్ర అభ్యర్థులు ఉంటే వారు కోరుకున్న మూడు సింబల్స్ ఎంచుకోవాలన్నారు. నాలుగు సెట్ల వరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేయవలసి ఉంటుందన్నారు. 25 సంవత్సరాలు నిండినవారు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలన్నారు. 30వ తేదీన జరిగే ఎన్నికలకు ముందు 48 గంటల నుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఎన్నికల అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, దౌల్తాబాద్ తహసీల్దార్ విజయకుమార్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్ పాల్గొన్నారు.





ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన ఎనుముల రేవంత్ రెడ్డి

6న నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-కోడంగల్

తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరపున కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తరపున మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, టిపిసిసి ప్రతినిధి ఎండి. యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు లు రేవంత్ రెడ్డి నామినేషన్ మొదటి సెట్ పత్రాన్ని దాఖలు చేశారు. నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్‌కు అందజేశారు. ఈ నెల 6వ తేదీన రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నయుం, వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, కార్యదర్శి రాము, దౌలతాబాద్ మండల అధ్యక్షులు వెంకట్ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని గెలిపించాలి

- రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కొత్త బలిజ రాజు
- పీరంపల్లిలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-కుల్కచర్ల

పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని మరోసారి గెలిపించాలని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కొత్త బలిజ రాజు అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పీరంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డి గెలుపు కోసం గడపగడపకూ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. పరిగి నియోజకవర్గంలో మహేష్ రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చాకలి మొగులయ్య, అంజి, చింతకాయల రమేష్, చింతకాయల నరసింహులు, నక్క సత్తయ్య, జంబు మొగులయ్య, బైరం హనుమంతు, పడమటి పెంటయ్య, నక్క పుల్లయ్య, మంగలి నరసింహులు, ఎర్రం శ్రీనివాస్, ఎర్రం సాయిలు, బొల్ల నర్సింలు, వడ్ల మాధవులు, బక్కని శ్రీను, జంబు వెంకట్ రాములు, చెక్కల నరేష్, చింతకాయల వెంకటయ్య, మస్కట్ చెన్నయ్య ఎర్రం మొగులయ్య, మంగలి శివకుమార్, ఎర్రం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

డిగ్రీ కళాశాలలో ఓటరు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-కోడంగల్



ఎన్నికలలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ వినియోగించుకుని మంచి పాలకులను ఎన్నుకోవాలని స్వీప్ నోడల్ అధికారి మల్లేశం సూచించారు. శుక్రవారం కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వీప్ ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటు హక్కు పొందిన వారంతా నవంబరు 30న జరిగే అసెంబ్లీ ఎన్ని కలలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని కోరారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అందరూ ఓటును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. 18 ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకున్న వారందరూ ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూవో కోటజీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారామ్, ఏఎస్‌డబ్ల్యుఓ వీరానందం, డబ్ల్యుహెచ్‌ఓ హనుమంత్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

రానున్నది ఇందిరమ్మ రాజ్యమే







- పీసీసీ సభ్యుడు డాక్టర్ రితిక్ రెడ్డి
- డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని ప్రజలందరూ పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలని పీసీసీ సభ్యుడు డాక్టర్ రితిక్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి , కాంగ్రెస్ బ్లాక్ బీ అధ్యక్షుడు భరత్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ , జిల్లా నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ ముజాహిద్‌పూర్, కామునిపల్లి తదితర గ్రామాలలో కాంగ్రెస్ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఎంపీటీసీ ఆనందం ముదిరాజ్, రాంలాల్, మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్, జింకల యాదయ్య యాదవ్, అంతారం సర్పంచ్ కృష్ణ, భరత్ రెడ్డి , శివానంద్, గణేష్ ముదిరాజ్, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి సర్పంచ్ శంకర్ నాయక్

- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-కోడంగల్



కోడంగల్ మండలం పోచమ్మ తండా సర్పంచ్ శంకర్ నాయక్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ శంకర్ నాయక్‌ను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ శంకర్ నాయక్ తో పాటు పోచమ్మ తండా పంచాయతీ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, సర్పంచ్ వెంకట్ రెడ్డి, గోడాల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నం నామినేషన్ దాఖలు

- మొదటి నామినేషన్ : నియోజకవర్గం ఎన్నికల అధికారి సాయిరాం
- డీసీపీ, ఇద్దరూ ఏసీపీలు, ముగ్గురు సీఐలు, ఆరుగురు ఎస్ఐలు, 90 మంది పోలీస్ సిబ్బంది



నవతెలంగాణ-చేవెళ్ల

నామినేషన్ల మొదటి రోజు చేవెళ్లలో ఒక నామినేషన్ వచ్చిందని చేవెళ్ల నియోజకవర్గం ఎన్నికల అధికారి సాయిరాం తెలిపారు. శుక్రవారం బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నం తరపున ఆయన కుమరుడు ప్రమోద్ నామినేషన్ వేశారన్నారు. నామినేషన్ కేంద్రానికి వచ్చే రహదారిపై 100 మీటర్ల దూరంలో భారీ కేడ్లు ఏర్పాటు చేసి మూడంచల భద్రతను ఏర్పాటు చేశారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో, ఆర్అండ్‌బీ గెస్ట్ హౌ వద్ద, చేవెళ్ల ఎంపీడీవో కార్యాయలం వద్ద మూడు చోట్ల భారీకేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, సీఐ లక్ష్మారెడ్డి నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. డీసీపీ, ఇద్దరు ఏసీపీలు, ముగ్గురు సీఐలు, ఆరుగురు ఎస్ఐలు, 90మంది పోలీస్ సిబ్బంది ఇక్కడ పనిచేస్తున్నారు.

పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-ఆదిబట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడా గ్రామనికి చెందిన పలువురు యువకులు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి వారికి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల మాయమాటలకు ప్రజలు విసిగిపోయారని అన్నారు. తెలంగాణ సెంటు మెంట్ పేరుతో తొమ్మిదేండ్లుగా కాలయాపన చేశారనీ, తొందరలోనే ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని బాల్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను చూసి, పార్టీలోకి వలసలు పెరిగాయన్నారు. ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెట్టు అశోక్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పొట్టి కల్యాణ్, కామాండ్ల వెంకట్, కొయ్యడ సురేందర్, బలరామ్, కార్తీక్, వినోద్, పాండు, శివ తదితరులు పాల్గొన్నారు.

5న బీఆర్ఎస్ యువ గర్జన సభను విజయవంతం చేయండి

- బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు విఘ్నేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

5న మండలంలోని మీర్‌పేటలో బీఆర్ఎస్ యువగర్జన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షులు కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువజన విభాగం కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కందుకూరు మండలం నుంచి అత్యధిక సంఖ్యలో యువత తరలివచ్చి సభను విజయ వంతం చేయాలని కోరారు.బీఆర్ఎస్ మహే శ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, ఉపాధ్యక్షులు ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి, యూత్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, ఉదయ్, మైనారిటీ అధ్యక్షులు అలీ, సోషల్ మీడియా రూరల్ కన్వీనర్ కాకి రవి, యువజన విభాగం నాయకులు కత్తుల వెంకటేష్, శ్రీకాంత్, రాజ, భరత్, పాల్గొన్నారు.

ఎప్పటికైనా ఇంటోడు ఇంటోడే.. బయటోడు బయటోడే..

- కాంగ్రెస్ అభ్యర్థి వలస పక్షి..
- మన ఇంటి బాధ బయటోనికి ఎట్ల అర్థం అయితది..
- తాండూరులో ఒక్క సేవా కార్యక్రమం చేయలేనివారు ఏం అభివృద్ధి చేస్తారు
- తాండూరు ప్రజల సంక్షేమమే నా లక్ష్యం
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- బషీరాబాద్‌లో ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమానికి భారీ స్పందన





నవతెలంగాణ-తాండూరు

ఎప్పటికైనా ఇంటోడు ఇంటోడే.. బయటోడు బయటోడే అని బీఆర్ఎస్ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూర్ నియోజక వర్గంలోని బషీరాబాద్ మండలం ఇస్మాయిల్‌పూర్, జలాలపూర్, నీళ్లపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని నిర్వ హించారు. సందర్భంగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ అభ్యర్థి వలస పక్షి అని అన్నారు. మన ఇంటి బాధ బయటోనికి ఎట్ల అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తానంటే మనం నమ్మి మోస పోవద్దని ప్రజలకు సూచించారు. బీఆర్ఎస్ మూడవ సారి అధికారంలోకి రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాండూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన లక్ష్యమన్నారు. తాండూరుకు ఎవ్వరు తేలేని నిధులు తీసుకొచ్చి , తాండూరు పట్ట ణంతో పాటు ప్రతీ పల్లె రూపురేఖలు మార్చిన ఘనత తనకే దక్కుతుందన్నారు. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోరుతూ సంచలన మెనిఫెస్టోను విడుదల చేశారని అన్నారు.ఈ మేనిఫెస్టోలో సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ. 3 వేల గౌరవ వేతనం, వికలాంగులకు రూ.6వేలు, ఆసరా పింఛన్లు రూ.5 వేలు, రైతుబంధు రూ.16 వేలు పెంపు (అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రూ.12 వేలు విడుతలవారిగా పెంపు) , బీసీలకు అమలు చేస్తున్న పథకాలు, దళితబంధు పథకం అర్హులందరికీ అందజేస్తామన్నారు. అంతేకాకుండా గిరిజనేతరులకు కూడా పోడు భూములు ఇచ్చే అంశం పరిశీలనలో ఉందన్నారు.ఆరోగ్యశ్రీ పథకం రూ.15 లక్షల పెంపు, అర్హులైన వారందరికీ రూ. 400కే సిలిండర్, అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు కూడా రూ. 400కే సిలిండర్, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం, 'కేసీఆర్ బీమా ప్రతి ఇంటిటి ధీమా' పేరుతో రూ. 5 లక్షల బీమా పథకం (93 లక్షల మందికి లబ్ధి), లంబాడీ తండాలు, గోండు గూడేలను పంచాయతీలను చేస్తామన్నారు. అసైన్డ్ భూములు కలిగి ఉన్నవారికి భూ హక్కులు, ఇంటి స్థలం లేని పేదలకు ఇండ్ల స్థలాలు, సంక్షేమ పథకాలను తీసుకొస్తున్న గౌరవ కేసీఆర్ గెలిపించి హాట్రిక్ సీఎం చేయాలన్నారు. 'మీ బిడ్డగా తనను రోహిత్ రెడ్డిని ఆశీర్వదించి మరొక్కసారి సేవచేసే భాగ్యం కల్పించాలని' ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య



నవతెలంగాణ-శంకర్‌పల్లి

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్‌లోని గంజ్ హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 2,3,7,11, 12,13, 14, 15వార్డుల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథాకాలు అమలు చేస్తూ, ప్రతి కుటుంబానికి సీఎం కేసీఆర్ భరోసానిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మెనిఫేస్టోను ప్రజలు ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ బిఆర్ఎస్ వైపే ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా ఏకమై మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించి మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేస్తారని దీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల అభివృద్ధి చేయడం కోసమే సీఎం కేసీఆర్ తననకు మూడోసారి అవకాశం ఇచ్చారనీ, ప్రజలందరూ తనను మూడోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ మండల మున్సిపల్ అధ్యక్షులు కావలి గోపాల్, వాసుదేవ్ కన్నా, మిర్జాగూడ సర్పంచ్ రవీందర్ గౌడ్, నాయకులు బి.అశోక్ కుమార్, ఇంద్రాసేనారెడ్డి, పండిత్ రావు, పాండురంగారెడ్డి, టంగుటూరు ఎం.శ్రీనివాస్, దండు సంతోష్, శ్రీధర్,



నేడు మహేశ్వరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

- ఏఈ చక్రపాణి

నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరం మండలంలోని పలు ప్రాంతాల్లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ నిలిపి వేయనున్నట్టు ఏఈ చక్రపాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు మామిడిపల్లి సబ్ స్టేషన్‌లో మరమ్మతులు పనులు చేపటనున్నట్టు తెలిపారు. ఏఎంపీ పీడర్, ఆగఖాన్, వీడియో ఖాన్, హౌసింగ్ బోర్డు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

- బీఆర్ఎస్ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు రూరల్

అభివృద్ధికి ఆకర్షితులై పలువురు పార్టీలోకి చేరుతున్నట్టు బీఆర్ఎస్ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ మండలం కొత్తలాపూర్ గ్రామానికి చెందిన యువకులకు పార్టీలో చేరారు. వారికి గులాబి కుండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి బీఆర్ ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నవంబర్ 30న నిర్వహించే పోలింగ్ కేంద్రాల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

- స్వీప్ నోడల్ అధికారి మల్లేశం
- డిగ్రీ కళాశాలలో ఓటరు అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-కొడంగల్

ఎన్నికలలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ వినియోగించుకుని మంచి పాలకులను ఎన్నుకోవాలని స్వీప్ నోడల్ అధికారి మల్లేశం సూచించారు. శుక్రవారం కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వీప్ ఓటర్ అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటు హక్కు పొందిన వారంతా నవంబరు 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికలలో ఎలాంటి ప్రలో భాలకు లొంగ కుండా, ఓటు వేయాలని కోరారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు అందరూ ఓటును సద్వి నియోగం చేసు కొనేలా చూడాల న్నారు. 18 ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకున్న వారందరూ ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీడబ్ల్యూవో కోటజీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం, ఏఎస్ డబ్ల్యు ఓ వీరానందం, డబ్ల్యు హెచ్ ఓ హనుమంత్ రెడ్డి , విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

- కాంగ్రెస్ షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్ పార్టీ ఆదరించండి అని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ గెలవాలని కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ రోడ్డులో కాంగ్రెస్ యువ నాయకులు వలిగి ఆనంద్, రాజశేఖర్, నీరటి వాసు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వీర్లపల్లి శంకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలవడానికి చాలా మంచి అవకాశాలు ఉన్నాయని, కాబట్టి ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ప్రజలు ఎలాగా పనిచేశారో అలాగే బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త



పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్, దంగు శ్రీనివాస్ యాదవ్, బస్వం అప్ప, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో గడపగడపకూ బీఆర్ఎస్

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్

నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్ గడపగడపకూ బీఆర్ఎస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. మరొకసారి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. షాద్‌నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ



మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ చింత కింది రాజేందర్ గౌడ్, జోగు బాలరాజు, జంగ గళ్ళ శివకుమార్, రవి నాయక్, శ్రవణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలోని 8వ వార్డులో ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమం తీసుకొచ్చారని తెలిపారు. మంత్రి కేటీఆర్ సహకారంతో పరిగి పట్టణ కేంద్రంలో రూ.15 కోట్ల అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. పరిగి పట్టణ కేంద్రంలోని అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. దీనితో పరిగి రూపురేఖలే మారిపోయాయని అన్నారు. అంతేకాకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశామని అన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువకులకు ప్రాధాన్యత కల్పించిన ఏకైక పార్టీ బీఎస్పీ

- షాద్‌నగర్ బహుజనుల ఆశీర్వాదంతో బీఎస్పీ జెండా ఎగరడం ఖాయం
- బీఎస్పీ షాద్‌నగర్ అభ్యర్థి ప్రశాంత్ ముదిరాజ్

నవతెలంగాణ-షాద్‌నగర్

2023 సార్వత్రిక ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ యువతకు అసెంబ్లీ టికెట్ కేటాయించి ప్రాధాన్యత కల్పించిందని షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం బీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను ప్రజల పక్షాన పోరాడి ఉద్యమాలను చేసినట్టు తెలిపారు. తన పోరాటాలకు ప్రజలు మద్దతుగా నిలిచారని, తనకు చిన్న వయస్సులో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. బహుజనుల ఆశీస్సులతో షాద్‌నగర్ నియోజకవర్గంలో నీలి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ఆ నాయకులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. నియోజకవర్గంలో 90 శాతం ఉన్న బహుజనుల ఓటర్లు మెజార్టీ ప్రజలు తనకు మద్దతుగా నిలుస్తారని తెలిపారు. బీఎస్పీ మేనిఫెస్టోను నియోజకవర్గంలోని ప్రతి గడపకు వెళ్లి వివరిస్తామని తెలిపారు. అవకాశవాద రాజకీయ పార్టీల్లో ఉన్న బహుజన సోదరులంతా బీఎస్పీలోకి రావాలని కోరారు. షాద్‌నగర్ నియోజకవర్గ



రాజకీయాల్లో తలపండిన హేమహేమీలతో తలపడనున్న యువ నాయకుడు ప్రశాంత్ ముదిరాజ్ ని ఆశీర్వదించి బహుజన సమాజ్వాది పార్టీని గెలిపించుకుందామని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో గుండేటి నర్సింలు, పొట్ట నర్సింగ్ రావు, తుప్పరి కుమార్, దుర్గని శ్రీనివాస్, ఇంద్రసేన, సుదర్శన్, జయప్రకాష్, ఆంజనేయులు, ఉదయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వట్టినాగులపల్లిల్లో నేడు వైద్య శిబిరం ఏర్పాటు

బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్



నవతెలంగాణ-గండిపేట్

నేడు వట్టినాగులపల్లి గ్రామంలో పేదలందరి కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు బీఆర్ఎస్ 2వ వార్డు నాయకులు బ్యాగరి విష్ణు అన్నారు. శుక్రవారం ఆయన వట్టినాగులపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విష్ణు వారి ఫ్రైండ్స్ రియల్టీ అసోషియేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని కాంటిజెంటల్ ఆస్పత్రి ఆర్గనైజర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి నార్సింగి చైర్‌పర్సన్ రేఖాయాదగిరితో పాటు స్థానిక నాయకులు పాల్గొంటారని తెలిపారు. గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెడికల్ క్యాంపు ఉంటుందని తెలిపారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు దారుణం



- బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం లీడర్లపై దాడులు చేయారా..?
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంకల పాపిరెడ్డి

నవతెలంగాణ-గండిపేట్

కాంగ్రెస్ నాయకులను టార్గెట్ చేసి ఐటీ దాడులు చేయడం దారుణమని గండిపేట్ సినీయర్ నాయకులు లంకల పాపిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన నార్సింగి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు పెద్ద కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆ విషయాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేయిస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులపై కాకుండ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం నాయకులపై ఐటీ దాడులు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కుట్రలు చేసిన వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు.

తనిఖీలలో పట్టుబడ్డ డబ్బులు

ఎస్ఐ స్రవంతి



నవతెలంగాణ-కోట్‌పల్లి

ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలలో కోట్‌పల్లి పోలీస్టేషన్ పరిధిలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా కారును తనిఖీ చేయగా రూ. లక్ష 37 వేలు లభించాయి. నగదుకు సరైన పత్రాలు లేకపోవడంతో పోలీసులు వికారాబాద్ ట్రెజరీ కార్యాలయంలో అప్పగించినట్టు ఎస్ఐ స్రవంతి తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది నాగేశ్, సక్కు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆనంద్‌ను ఆశీర్వదించాలి

బీఅర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆల్లపురం శ్రీనివాస్

నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ జిల్లా బీఅర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను అసెంబ్లీ ఎన్నికలో భారీ మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం మండల పరిధిలోని సల్బత్తాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో గడపగడపకూ తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల ను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లలో సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, సిహెచ్ నర్సింలు, ఏ చంద్రయ్య, కే కృష్ణయ్య ,బుర్నాపూర్ మల్లేష్, జి సంతోష్, కే మహేష్, అలేటి బసప్ప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మొదటి రోజే నామినేషన్

- నామినేషన్ వేసిన పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ అభ్యర్థి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఎన్నికల షెడ్యూల్ వెలబడిన మొదటి రోజే ఇబ్రహీంపట్నం శాసన సభకు ఒక నామినేషన్ దాఖలు అయింది. పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ అభ్యర్థి సదానంద రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డికి తమ నామినేషన్ అందజేశారు. ఈ నెల తొమ్మిదవ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ అవకాశం ఉండడంతో ఇంకా అభ్యర్థులు ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఖానాపూర్ సమీపంలోని ఆర్డీవో కార్యాలయంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ వేసేందుకు కేవలం ముగ్గురు నుంచి ఐదుగురిని మాత్రమే అనుమతిస్తున్నారు. అంతకుమించి ఉన్న వారిని 100 మీటర్ల దూరంలోనే నిలువరిస్తున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికల అధికారులు జారీచేసిన గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే లోనికి అనుమతిస్తున్నారు. ఈ ప్రాంతంలో 144సెక్షన్ విధించారు.

హత్య కేసును చేధించిన పోలీసులు

- భార్యను బైక్‌పై నుండి కింద పడేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన భర్త
- పోలీసుల విచారణలో బయటపడ్డ వైనం

నవతెలంగాణ-ధారూరు



భార్యను చంపి ప్రమాదంగా చిత్రీకరించిన భర్త ప్రకాష్‌నే నిందితుడిగా పోలీసులు విచారణలో తేల్చారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సీఐ రామకృష్ణ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా బంట్వారం మండల పరిధిలోని మద్వాపూర్ (వెంకటాపూర్) గ్రామానికి చెందిన ప్రకాష్ తన భార్యను అక్టోబర్ 25న అతని బైక్ పై ఎక్కించుకొని బంట్వారం వెళ్తుండగా గేటు సమీపంలో ఓ గుంతలో బైక్ పడి ప్రమాదవశాత్తు పడిపోయింది. తన భార్యకు తలకు గాయాలై అక్కడే మృతిచెందిందని బంట్వారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తమదైన శైలిలో విచారించారు. మృతురాలి బంధువులు భర్త ప్రకాష్‌పై అనుమానం వ్యక్తం చేయడంతో అతడిని పోలీసులు విచారించారు. తాను గతంలో వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో తరుచూ భార్యభర్తల మధ్య గొడవలు జరిగేవని, పథకం ప్రకారమే బైక్‌పై నుంచి గుంతలో పడేసి, అదే అదునుగా పక్కనే బండరాయితో తలపై కొట్టినట్టు ప్రకాష్ విచారణలో ఒప్పుకున్నాడని తెలిపారు. ప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్టు సీఐ తెలిపారు.



ఎమ్మెల్యేను కలిసిన శివపురి కాలనీ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-గండిపేట్

శాసన సభ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కే తమ మద్దతు ఉంటుందని మణికొండ మున్సిపాలిటీలోని శివపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అసోషియేషన్ సభ్యులు అన్నారు. శుక్రవారం ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీరాములు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి సన్మానించారు. తమ మద్దతు ఉంటుందని తెలిపారు.



దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామానికి చెందిన బోయిని రమేష్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటులో బండవెల్లికర్ల సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం గుండాల్ గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో పార్టీ కండువా వేసుకొని ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ కండువా వేసుకొని ప్రచారం చేస్తున్న ఎలక్ట్రిసిటీ సిబ్బంది రమేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని గుండాల్ గ్రామ కాంగ్రెస్ యువనాయకులు రామచంద్ర రెడ్డి జిల్లా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటును కోరారు. నవతెలంగాణ-దోమ

ప్రజా సమస్యలే ఎజెండా

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్
- చట్టసభల్లో కమ్యూనిస్టులు అవసరం
- సీపీఐ(ఎం)ను ఆదరించి గెలిపించాలి



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రజా సమస్యలే ఎజెండాగా సీపీఐ(ఎం) పనిచేస్తుందని జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. దున్నేవానికే భూమి కావాలన్న నినాదంతో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. అనేక ప్రజా సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఆదరించాలని కోరారు. ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. 1951 నుంచి కమ్యూనిస్టు పార్టీలు ఆటుపోట్లను ఎదుర్కొంటూనే ఉన్నాయని చెప్పారు. నేడు సైతం అనేక ఆటుపోట్లకు గురవుతున్నాయన్నారు. అయినా ప్రజా సమస్యలను తీసుకొని ఉద్యమాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. కమ్యూనిస్టులు లేని చట్టసభల్లో ప్రజా సమస్యలు చర్చకే రావడం లేదన్నారు. గెలిచేవారు, ఓడేవారు డబ్బులు, బలమైన నాయకుడు అనే మాటనే చర్చకు వస్తున్నాయన్నయని, కార్మిక వర్గం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. కేవలం కమ్యూనిస్టులు మాత్రమే వారి సమస్యలను తన భుజాలపై వేసుకొని పని చేస్తున్నారని చెప్పారు. ప్రజల పట్ల నిబద్ధతగా, నిక్కచ్చిగా నిలబడేది కమ్యూనిస్టులేనన్నారు. 15 సంవత్సరాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పాలక పక్షాలు పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సైతం హామీలను అమలు చేయడం లేదన్నారు. రంగారెడ్డి జిల్లాలో 1239 రెండు పడకల ఇండ్లను మంజూరు చేసిందన్నారు. వాటిలో 1056 ఇండ్లకు టెండర్లు పిలిస్తే కేవలం 563 ఇండ్లకు మాత్రమే టెండర్లు వేశారన్నారు. నేటికీ వాటి పని ప్రారంభం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కరికి కూడా ఇంటినీ కేటాయించి అప్పజెప్పలేదన్నారు. మూడు ఎకరాల భూమి ఊసే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 2014–15 సంవత్సరంలో జిల్లాలో కేవలం ముగ్గురికి మాత్రమే భూ పంపిణీ చేసినట్లు రికార్డులు చెబుతున్నాయని వివరించారు. 2017 సంవత్సరంలో 13 మందికి 36 ఎకరాలు పంపిణీ చేసినట్టుగా అధికారులు చెబుతున్నారని అవి కూడా పూర్వ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పంపిణీ చేశారని చెప్పారు. ఇదిలా ఉంటే గజ్వేల్, సిరిసిల్ల జిల్లాల్లో సంవత్సరానికి 300 మందికి భూ పంపిణీ చేశారన్నారు. అక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే, ఇబ్రహీంపట్నంలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే కొనసాగుతున్నారని, అక్కడ భూ పంపిణీ సాధ్యమైనప్పుడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎందుకు సాధ్యపడడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని పేదల నుండి నిర్బంధంగా గుంజుకుంటున్నారని చెప్పారు. సెంటు భూమి పంపిణీ చేయక పోయినా పేదల నుంచి భూములు గుంజుకున్నారన్నారు. మరోవైపు జిల్లాలో రెండు లక్షల వరకు ఇండ్ల కోసం పేదలు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. వారికి ఎందుకు ఇండ్లు, ఇళ్ల స్థలాలను కేటాయించడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజా సమస్యల ఎజెండాగా తాము ప్రజాక్షేత్రంలోకి వెళ్లనున్నామని చెప్పారు. బూర్జువా శక్తులను ఓడించి కమ్యూనిస్టులను ఆదరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామేల్, యాదయ్య, జగదీష్, మధుసూదన్ రెడ్డి, కవిత, చంద్ర మోహన్, శోభన్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, నరసింహ, జగన, రాంచందర్, జంగయ్య, కిషన్, నర్సిరెడ్డి, శ్యామ్ సుందర్, శ్రీనివాస్ రెడ్డి, ఈ నర్సింహ, అంజయ్య, నాయకులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి







- బీఆర్ఎస్ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డి సతీమణి ప్రతిమరెడ్డి

నవతెలంగాణ-దోమ

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం వచ్చిన వెంటనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమ రెడ్డి అన్నారు. శుక్రవారం దోమ మండల పరిధిలోని రాకొండ, గుండాల్ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తుందనప్నారు. కర్నాటక ప్రకటించిన పథకాలను అమలు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆ ఇబ్బందులు మనకు వద్దు అన్నారు. ఐదు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా, 24 గంటలు కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో చెప్పిన పథకాలే కాకుండా ఎన్నో కొత్త పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. పరిగి అభివృద్ధి మహేశ్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు సుజాతవెంకట్ రెడ్డి, వెంకటమ్మ, పిఏసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు గోపాల్ గౌడ్, మచ్చేందర్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఉపసర్పంచులు, గ్రామాల అధ్యక్షులు, నాయకులు సంతోష్ కుమార్, మణికంఠ, నాయకులు, మహిళలు, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజల అభివృద్ధి



- పథకాల పేరుతో కేసీఆర్ ప్రజలను దోచుకున్నారు
- పరిగి మాజీ శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-పూడూర్

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని పరిగి మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ అభ్యర్థి టి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పూడూరు మండల పరిధిలోని అంగడి చిటంపల్లి, పోలిరెడ్డి గూడ చెంగముల రేగడి మామిడిపల్లి బర్లపల్లి కుత్బుల్లాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి డబుల్ ఇండ్లు ఇవ్వలేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. కొన్ని పథకాలు సొంత పార్టీ నాయకులకే ఇచ్చుకున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి మనమందరం రుణపడి ఉన్నామని ఈసారి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి రామ్మోహన్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, సొసైటీ చైర్మన్ పి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ భగవాన్దాస్, కడుమూరు శ్రీనివాస్ గుప్తా, కడ్లపల్లి శ్రీనివాస్, మన్నెగూడ అజీమ్ పటేల్, బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, రాకంచెర్ల పెంటయ్య వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు



పెంజర్లలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థరెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు

మండలంలో పెంజర్ల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. షాద్‌నగర్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్, సుమన్, ఉపసర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ రమేష్, ఎర్రోళ్ళ జగన్, శ్రీకాంత్ రెడ్డి, పద్మారెడ్డి, గణేష్, సుధాకర్, రమేష్, సురేందర్, అఫ్రోజ్, గిరి, కృష్ణ, శివ, భాస్కర్, బాల్‌రాజ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో పలువురు చేరిక

నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామానికి చెందిన 50మంది బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, పరిగి బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ బూనేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మహిపాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజయ్య, జిల్లా కార్యదర్శి కేశవులు, అసెంబ్లీ కన్వీనర్ రూపీఖాన్ పేట్ నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, యువ మోర్చ మండల అధ్యక్షుడు గడుసు మహిపాల్, వార్డు సభ్యులు కాటన్ పల్లి మహిపాల్, బైరం యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ముఖద్వారానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కుల్కచర్ల



కుల్కచర్ల మండల కేంద్రంలోని మైలమ్మ చెరువు సమీపంలోని ఆంజనే యస్వామి దేవాలయం ముఖద్వారం నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. చాపలగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి ఆర్థిక సహకారంతో నిర్మాణం చేపడుతున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, పీసీసీ సభ్యుడు డాక్టర్ రితిక్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, మండలాధ్యక్షుడు ఆంజనేయులు ఎంపీటీసీలు ఆనందం, రాంలాల్, రామచంద్రయ్య వినోద్, సర్పంచ్ శ్రీను యాదయ్య, జంగయ్య శ్రీను, సర్పంచ్ కృష్ణ, శ్రీను, జగన్, గణేష్, శివానందు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

మొదటిరోజు రెండు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-పరిగి



పరిగి అసెంబ్లీ నియోజకవర్గం 54లో శుక్రవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలోని ఆర్వో కార్యాలయంలో బయికాని శ్రీశైలం స్వతంత్ర అభ్యర్థి రెండు నామినేషన్ పత్రాలను తన అనుచరులతో కలిసి ఆర్వో విజయ కుమారికి అందజేశారు.

కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



- ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో పాటు ఆమనగల్ పట్టణానికి సీనియర్ నాయకులు వస్పుల జంగయ్య, కాలే మల్లయ్య తదితరుల ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కసిరెడ్డి దంపతుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందుతారని అన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతి నెల రూ.2500లు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. ఇంలాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయా శాఖలతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను అందరిని పర్మినెంట్ చేస్తామని కసిరెడ్డి చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గాజుల శ్రీనివాస్, పెంటయ్య, వెంకటేష్, నర్సింహ, పరమేష్, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

పతికి మద్దతుగా సతి ఇంటింటి ప్రచారం

కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కసిరెడ్డి మాధవి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటేసి కసిరెడ్డికి అండగా నిలవడంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని ఆమె పేర్కొన్నారు.

కసిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

కడ్తాల్ మండల కేంద్రంలోని వివిధ కాలనీల్లో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్‌తో కలిసి కాంగ్రెస్ జిల్లా మైనార్టీ నాయకులు జహాంగీర్ బాబా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మహేష్, జంగయ్య, శ్రీకాంత్, యాదగిరి, నరసింహ, కంబాలపల్లి సాయిలు, జీ.జంగయ్య సిద్ధిగారి శీను, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కసిరెడ్డి.

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామానికి చెందిన జాటోత్ సక్రు నాయక్ అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం సక్రు నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్ పాల్గొన్నారు.







ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం





నవతెలంగాణ-గండిపేట్

ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ 17, 9 వార్డుల్లో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, వైస్ ఛైర్మెన్ వెంకటేష్‌యాదవ్, మహిళ మండలాద్యక్షురాలు పత్తి శోభరాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మణికొండలో ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మైనార్టీ మండలాధ్యక్షులు, మణికొండ మున్సిపల్ మహిళ అధ్యక్షురాలు రూపారెడ్డి, బండ్లగూడ కార్పొరేషన్‌ల్లో మేయర్ మహేందర్ గౌడ్, అధ్యక్షులు సురేష్ గౌడ్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









తెలంగాణలో కాంగ్రెస్ పవనాలు

- సీఎంగా రేవంత్ రెడ్డి
- దానస్కాంలో ఎంపీ రంజిత్ రెడ్డి
- కాళేశ్వరంలో తిన్నది కేసీఆర్‌తో కక్కిస్తాం
- కాంగ్రెస్ వికారాబాద్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ వికారాబాద్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన రెండు నామినేషన్లను దాఖలు చేశారు. వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మకు అందజేశారు. ఆయన నామినేషన్‌ను మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో తిన్న సొమ్మంతా కక్కిస్తామని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఓడిపోతుం దని పరోక్షంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సాంకేతాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి రూ.300 కోట్ల దాన కుంభకోణం చేశారని, ఆ సొమ్ముతో వికారాబాద్ నియోజకవర్గంలో ఓట్లు కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ అనుభవం లేని ఎంపీ రంజిత్ రెడ్డి లీడర్లను ఓట్లను కొనుగోలు చేస్తే అందరూ ఆయన వైపు వెళ్తారని అనుకోవడం అవివేకమని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందిన ఆయన ఈ ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చారా.. ఈ ప్రాంతాలను అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు లోకల్ నాన్ లోకల్ అనే ఫీలింగ్ తెచ్చి ఓటర్లను తికమక పెట్టి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాను తాండూరు పట్టణానికి చెందిన వాడనని మర్పల్లి మండలంలో నివాసం ఉంటున్నానని తెలియజేశారు. రాజ్యాంగం ప్రకారం వికారాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్టు తెలియజేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ డబుల్ డిగ్రీ చేసిన అని చెప్పుకుంటున్నా ఆయనకు రాజకీయ పరిజ్ఞానం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరమేష్, పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రత్నారెడ్డి, విశ్వనాథ్, సత్యనారా యణ, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, కిషన్‌నాయక్, వాహిద్మీయా, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



నవతెలంగాణ-తుర్కయంజాల్

బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు వంగేటి లక్ష్మా రెడ్డిలు కోరారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు పరిధిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి రూ.2931 కోట్లతో అభివృద్ధి చేశారని వారన్నారు. మరోసారి మంచిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులు చెవుల దశరథ, దాసు, వస్పరి బాబయ్య, కొల్లూరు నిరంజన్ రెడ్డి, మేతరి శాంకర్, సుధాకర్, చెక్క కుమార్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి అష్టవింశ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-చందానగర్

చందానగర్‌లో వెంకటేశ్వర స్వామి అష్టవింశ 28వ బ్రహ్మోత్సవాలు ఆశ్వీజ బహుళ సప్తమి శనివారం నుంచి ద్వాదశి గురువారం వరకు వెంకటేశ్వర స్వామి మహా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారని నిర్వహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం, సాయంత్రం విశేష పూజలు, బలిహరణ, హారతి తీర్థ ప్రసా దాలు జరుపుతామని పేర్కొన్నారు. షణ్మత స్థాపనా చార్య, జగద్గురు శంకరాచార్య, విశాఖ శారదా పీఠాధిపతులు, స్వాత్మ కేంద్ర సరస్వతి మహాస్వామి దివ్య ఆశీస్సులతో దేవాలయ కమిటీ మెంబర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు.

'మా మద్దతు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డికే..'



నవతెలంగాణ-తాండూర్ రూరల్

తాండూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి ఎల్మకన్నా గ్రామానికి చెందిన చపల వర్గం వారు మద్దతు ప్రకటించారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ రామలింగారెడ్డి, గౌతపూర్ సర్పంచ్ రాజప్పగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, ప్రజాబంధు కోఆర్డినేటర్లు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు సాయిలు, దశరథ్, ఎంపీటీసీ వసంత్, గ్రామస్తులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇతర పార్టీ నేతల ఆ పార్టీలో చేరారు. మదినగూడా పార్టీ కార్యాలయంలో సుమారు 300 మంది యూత్ సభ్యులు, యువ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి జగదీశ్వర్‌గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై ఎన్నికల పరిశీల కుల ఆరా



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

జిల్లా అసెంబ్లీ ఎన్నికల వ్యయ పరిశీలకులు మునిష్ రజిని జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో ఉండే వివిధ రాజకీయ పార్టీల, అభ్యర్థులకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియామవళిని అనుసరించి చేస్తున్న ఖర్చులపై ఏంసిసి వ్యయ విభాగంలో నిర్వహిస్తున్న రికార్డులను వ్యయ పరిశీలకులు పరిశీలించారు. వార్తాపత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై ఆరా తీశారు. ఎంసీఎంసీ ద్వారా ప్రచారం నిమిత్తం ఇచ్చే అనుమతులను, అడ్వర్టైజ్మెంట్ తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోనీ చెక్ పోస్టులను కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా ఆయన పరిశీలించారు. అదేవిధంగా 1950 కాల్ సెంటర్, సీ విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయిలో అధికారులు నియమించినట్టు అబ్జర్వర్‌కు తెలిపారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో భాగంగా మద్యం, డబ్బుల తరలింపుపై ప్రత్యేక బృందాలను నియమించి అరికట్టేందుకై చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు సందర్శనలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ఏంసీసీ నోడల్ అధికారి కృష్ణన్, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి శంకరాచారి, ఎంసీఎంసీ నోడల్ అధికారి ఆరిఫోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-చందానగర్

హాఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని భవన నిర్మాణ కార్మికుల సంఘం సభ్యులు, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌గౌడ్, నిమ్మల రామ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిక వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. తనను మరోసారి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో నర్సింహ, మసూద్, ఆరిఫ్, శ్యామ్, వికాస్, నవీన్, రమేష్, బాలకృష్ణ, బోడా రమేష్, యాకూబ్, రమేష్, తదితరులు ఉన్నారు.

బీసీలు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటుబ్యాంక్

- శంషాబాద్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు టీ.జితేందర్



నవతెలంగాణ-శంషాబాద్

రాష్ట్ర జనాభాలో సగభాగమున్న బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తమ ఓటు బ్యాంకుగా వాడుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని మున్సిపల్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు టి జితేందర్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న బీఆర్ఎస్, 70 ఏండ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ బీసీలకు రాజ్యాధికారం ఇవ్వలేదన్నారు. బీసీలకు రాజ్యాధికారం రావాలంటే బీజేపీ తోనే సాధ్యమన్నారు. బీసీ ముఖ్యమంత్రి కావాలంటే తమను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మెట్టు రమేష్, అశోక్, శీలం రవి, కటిక రాకేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

- తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ కార్యకర్తలను కోరారు. శుక్రవారం మన్నెగూడలోని సార్థ కన్వెన్షన్ హాల్‌లో పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ అధ్యక్షతన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందని, దీనికి చరమగీతం పాడలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అనంతరం మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పదిహేను ఏండ్లుగా కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు తనకు తెలుసని అన్నారు. ఆ ఇబ్బందులు పోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, ఎల్బీ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రంగారెడ్డి, మున్సిలిపాలిటీల చైర్ పర్సన్‌లు మల్‌రెడ్డి అనురాధ, కొత్త ఆర్తికా గౌడ్, కప్పరి స్రవంతి, జడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్, హాయత్‌నగర్ సహకార బ్యాంకు చైర్మన్ చామ క్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీపతిగౌడ్, ఈసీ శేఖర్‌గౌడ్, గురునాథ్‌రెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, చిలుక మధుసూదన్‌రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు మంగమ్మ శివకుమార్, కొశిక ఐలయ్య, నక్క శివలింగం గౌడ్, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు దోమలపల్లి అంజయ్య, ముత్యాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహపూరితంగా మహిళల 'కర్వా చౌత్'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

పంజాబీ మహిళలు పవిత్రంగా భావించే 'కర్వా చౌత్'ను పంజాబీ సేవా సమితి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని అరోరా బాంకెట్‌లో ఘనంగా నిర్వహించారు. సెలబ్రిటీ మేకోవర్ ఆర్టిస్ట్, లాబెలినా డి సెలూన్ నుంచి నీరూ మోహన్ హాజరయ్యారు. మహిళలను మెహెందీ, ఫుట్ రిఫ్లెక్సాలజీతో ఉత్సాహపరిచారు. మహిళలు తమను తాము స్టైల్‌గా తయారు అయ్యేందుకు వీలుగా మేకోవర్ చిట్కాలను పంచుకున్నారు. రుచికరమైన ఆహారం, నోరూరించే పంజాబీ ఫిర్నితో పాటు మరెన్నో రుచికరమైన వంటకాలు ఆహార ప్రియులను కట్టిపడేసింది. వినోద కార్యక్రమాలు ఆహుతులను అబ్బురపరిచాయి.

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల హుడా కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పగడాల సత్యనారాయణ ఆధ్వర్యంలో సమవేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు.

చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గ్యాస్ సిలిండర్ పేలి గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి మైనారిటీ నాయకులు అన్వర్ షరీప్ ఆధ్వర్యంలో రూ.35వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీప్తిశ్రీ నగర్‌లో టి స్టాల్ నడిపే ప్రసాద్ అనే వ్యక్తి మూడ్రోజుల గ్యాస్ సిలిండర్ పేలుడులో గాయపడ్డాడు. శ్రీకర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఆర్థిక సాయం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వర్ షరీఫ్, నగర్‌వాసులు రవిగౌడ్, రాజు, విజయ్, హరికృష్ణ, బాబ్జి, అల్లాహుద్దీన్ పాల్గొన్నారు.

మొదలైన నామినేషన్ల పర్వం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి నామినేషన్‌ను కాంగ్రెస్ అభ్యర్థి వి. జగదీశ్వర్‌గౌడ్ శుక్రవారం వేశారు. తన నామినేషన్ పత్రాలను శేరిలింగంపల్లి ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డికి సమర్పించారు.

స్థానికేతరుల పాలన వద్దు- స్థానికుడే ముద్దు

- వికారాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్



నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

'స్థానికేతరుల పాలన వద్దు- స్థానికుడే ముద్దు' అని వికారాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైలార్ దేవరంపల్లి, పిలారం, రాళ్ళచిట్టెంపల్లి, గోధుమగూడ, జైదుపల్లి, సర్పన్ పల్లి, ద్యాచారం, గొట్టిముక్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కానీ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ హయంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. వికారాబాద్‌ను జిల్లా చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్టు తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

జోస్ అలుక్కాస్ కొత్త షోరూం ప్రారంభం



నవతెలంగాణ-చందానగర్

చందానగర్‌లో నాలుగో షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా హైదరాబాదులో తన ఉనికిని జోస్ అలుక్కా స్ విస్తరించింది. కొత్త షో రూమ్‌ను సినీ నటి పాయల్ రాజ్‌పుత్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్‌గా రూ.50వేల విలువైన బంగారు ఆభరణాలు కొనుగోలుపై ఒక బంగారు నాణ్యాన్ని వివాదాలు అందుకుంటారు. ఈ ఆఫర్ నవంబర్ 7 వరకు అందుబాటులో ఉంటుంది. వజ్రాలపై 20శాతం తగ్గింపును, ప్లాటినం అభరణాలపై విలువైన ఏడు శాతం తగ్గింపును వినియోగదారులు పొందవచ్చు. అంతేకాకుండా ప్రతి కొనుగోలుపై, వినియోగదారులకు ఒక ఉచిత బహుమతి లభిస్తుంది. పాత బంగారాన్ని కొత్త హెచ్ యూఐడీ హాల్ మార్క్ కలిగిన బంగారు ఆభరణాలతో మార్చుకోవడానికి, అనుబంధంగా ఉండే ప్రయోజనాలు పొందడానికి వినియోగదారులను ఆహ్వానిస్తున్నాం. కొత్త షో రూమ్‌లో శుభమాంగళ్యం బ్రైడల్ కలెక్షన్స్ 2023 ఫెస్టివల్ ఎడిషన్, పరంపర కలెక్షన్స్, ఐవి కలెక్షన్స్ ఆంటీ జోస్ అలుక్కాస్ ప్రత్యేక ఉప బ్రాండ్లు కూడా లభిస్తాయి. అభరణాల రిటైల్ 59 సంవత్సరాల రంగంలో సంవత్స రాలు ఆకట్టుకునే వారసత్వం కలిగిన జోస్ ఆలుక్కాస్ మార్కెట్లో అతిపెద్దగా ఆవిర్భవించడం కోసం100 కొత్త ఆభరణాల షోరూమ్ లను ఆరంభించాలనే లక్ష్యంతో విస్తరణ ప్రణాళికను ఇప్పటికే ఆవిష్కరించింది.

కేఎస్ రత్నం కేసులు, ఆస్తులు, అప్పులు..

నవతెలంగాణ-చేవెళ్ల

బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నంపై 2 కేసులు ఉన్నాయి. ఇందులో ఒకటి మాత్రమే పెండింగ్ కేసు ఉంది. బీజేపీ చేవెళ్ల అభ్యర్థిగా శుక్రవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాల్లో పలు విషయాలను వెల్లడించారు. రత్నంకు ఆయన కుటుంబ సభ్యులకు కలిపి ఆరు బ్యాంకులు ఖాతాలు ఉన్నాయి. ఆయనకు, కుటుంబ సభ్యుల వద్ద రూ.98వేల నగదు, రత్నంకు సంబంధించి సచివాలయం బ్రాంచ్‌లో రూ.1,04,000లుండగా, ఎస్బీఐ బుద్వేల్ బ్యాంకులో రూ.86,700లుండగా, మరో బ్యాంకుల్లో రూ.1626లు ఉన్నట్టు ఆఫిడవిట్‌లో చూపించారు. ఇన్నావో కారు, నిసన్ మైక్రా, హెూండాసిటీ, ఐసుజ్ 4 కార్లు ఉన్నాయని వెల్లడించారు. రూ.4.50లక్షల విలువగల 105 గ్రాముల బంగారం, అలాగే కుటుంబ సభ్యుల వద్ద రూ.6లక్షల విలువగల 135 గ్రాముల బంగారం ఉన్నట్లు తెలిపారు. రత్నంకు రూ.47లక్షలు, కుటుంబ సభ్యుల రూ.15లక్షల విలువల గల ఆస్తులున్నట్లు వెల్లడించారు. ఆయన, ఆయన కుటుంబ సభ్యుల పేరిట మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 119లో 3ఎకరాల 25 గుంటల వ్యవసాయ పొలం ఉన్నది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ రూ.49లక్షలు ఉంటుందని, అలాగే బంజరాహిల్‌లో సొంత గ్రామంలో ఇళ్లు, స్థలాలు ఉన్నట్లు చూపించారు. ఇళ్లు, ప్లాట్ల విలువ రత్నం పేరిట రూ.72లక్షల 83వేల 500లు కాగా, కుటుంబ సభ్యుల పేరిట రూ ఇళ్లు, ప్లాట్ల విలువ .3కోట్ల 74లక్షల విలువగల ప్రాపర్టీలు ఉన్నాయని తన ఆఫిడవిట్లలో పేర్కొన్నారు. కారు లోన్ రూ.18లక్షల 56వేల 011లు ఉందని చూపించారు.

కొత్తూరులో పోలీసుల కవాతు

- ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోండి
- శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు



శాసనసభ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి అన్నారు. సీఐ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన ఏసీపీ రామచంద్ర రావుతో కలిసి కొత్తూరు, తిమ్మాపూర్ లలో కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలంతా ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల్లో ధైర్యాన్ని నింపడానికే పోలీసులు కవాతు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, పోలీసులు మీకు అండగా ఉంటారని తెలిపారు.

పరిగి ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసు కార్యాలయం

నవతెలంగాణ -పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని పరిగి అసెంబ్లీ కాంసెన్సీ 54 ఎలక్షన్ రిటర్నింగ్ కార్యాలయాన్ని ఎక్స్పెండెచర్ అబ్జర్వర్ మనీష్ రజిని ఐఆర్ఎస్ శుక్రవారం పరిశీలించారు. మోడల్ కోడ్ ఆఫ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంసీసీ టీం ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండాలని సూచించారు. టీవీల్లో వచ్చే ఎలక్షన్ అడ్వటైజ్మెంట్, ప్రచారానికి సంబంధించింది ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలిపారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.



క్యాటరింగ్‌కు వచ్చి 8వ అంతస్తు నుంచి జారిపడ్డ బాలుడు

- చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-చందానగర్

మియాపూర్‌లోని సితార హెూటల్‌లో క్యాటరింగ్ పని చేయడానికి వచ్చి ఓ బాలుడు ప్రమాదవ శాత్తూ జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతిచెందాడు. బాలుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బట్టు రేణుక కుటుంబం టీయన్ నగర్‌లో నివాసం ఉంటున్నది. ఆమెకు అఖిల్(14), అక్షిత కూతురు ఉన్నారు. 8 ఏండ్ల కిందట తండ్రి మరణించడంతో తల్లి ఇండ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నది. అయితే ఆదివారం రాత్రి క్యాటరింగ్ పని నిమిత్తం మియాపూర్‌లోని సితార గ్రాండ్ హెూటల్‌కు అఖిల్ వెళ్ళాడు. పనిచేస్తున్న క్రమంలో రాత్రి 12.20 గంలకు 8వ అంతస్తులో ఉన్న రైలింగ్ నుంచి జారీ కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలు కాగా దగ్గరలోని ఆస్పత్రిలో హెూటల్ యాజమాన్యం చికిత్స అందించింది. ఆస్పత్రిలో బిల్లులు ఎక్కువ కావడంతో చికిత్సను ఆపేశారు. దీంతో సాయంత్రం బాలుడి బంధువులు ఆందోళనకు దిగారు. హెూటల్ యాజమాన్యం బాలుడిని ఎలా పనిలోకి తీసుకుంటారని, ఆస్పత్రి ఖర్చులన్నీ యజమాన్యం భరించాలని డిమాండ్ చేశారు. పోలీసులు వచ్చి హెూటల్ యాజమాన్యం తో మాట్లాడి బంధువులకు నచ్చ చెప్పడంతో ఆందోళన విరమించారు. అయితే ఈ క్రమంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు.

భార్య, కూతురును హత్య చేసిన భర్తకు జీవితఖైదీ

నవతెలంగాణ-చేవెళ్ల

భార్య కూతురును కిరోసిన్ పోసి హత్య చేసిన భర్తకు జిల్లా కోర్టు జీవితఖైదీతోపాటు పదివేల జరిమానా విధించింది. చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల గ్రామానికి చెందిన ఎరుకులి రాజు అదే గ్రామానికి చెందిన ఎరుకలి రోజాను ప్రేమ వివాహం చేసుకున్నాడు ఐదేండ్ల పాటు భార్య భర్తలు బాగానే ఉన్నారు. వారికి నాలుగేండ్ల కుమారుడు, ఆరు నెలల కీర్తన అనే పాప ఉంది. అతడిపై కొన్నేండ్లుగా పలు దొంగతనాల కేసులు ఉన్నాయి. వివాహం చేసుకున్న తర్వాత దొంగతనాలు మానుకుంటాడని అనుకున్నారు. అతడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో 2019 ఫిబ్రవరి 14 భార్య రోజా పిల్లలు ఇంట్లో ఉన్న సాయంత్రం రాజు ఇంటికి వచ్చి గొడవపడ్డాడు. గొడవ పెద్దది కావడంతో భార్య ఆత్మహత్య చేసుకుంటానని రాజును బెదిరించింది. భార్య రోజాతో మనశాంతి లేదని కూతురు కీర్తన, భార్యాలపై కిరోసిన్ పోసి నిప్పటించి రాజు పారిపోయాడు. అరుపులు విన్న చుట్టుపక్కల వారు చూసి వెంటనే ఇంట్లోకి వెళ్లి మంటలు ఆర్పి వారిని చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో భార్య, పిల్లలను నగరంలోని ఆస్పత్రికి తరలించారు. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తర్వాత రోజు కూతురు కీర్తన మృతి చెందగా.. ఫిబ్రవరి 17న భార్య రోజా మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని రాజును అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. వివాహం జరిగి ఏడేండ్లు పూర్తి కాకపోవడంతో అప్పుడు ఉన్న ఎస్ఐ హన్మంత్‌రెడ్డి, సీఐ గురువయ్య అతడిపై ఐపీసీ 302, 75 కేసు నమోదు చేసి చార్జ్ షీట్ చేశారు. అప్పటికే అతడిపై దొంగతనాల కేసు ఉండటంతో రుజువు కావడంతో 20 ఏండ్ల జైలు శిక్షపడింది. ఇప్పుడు భార్య, కూతురు హత్య కేసులో జీవిత ఖైదీ, పదివేల జరిమానా విధించారు.



రాహుల్ గాంధీతో కలిసిన యువ నేతలు

నవతెలంగాణ-ఆమనగల్

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇటీవల కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన విజయోత్సవ సభలో సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి నేతృత్వంలో ఆమనగల్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు మహమ్మద్ ఫరీద్ తదితరులు రాహుల్ గాంధీని కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించినట్టు వారు తెలిపారు.

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

- మొదటిసారి కౌన్సెలింగ్..రెండోసారి జైలు
- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు
- దోమ ఎస్ఐ రవిగౌడ్

నవతెలంగాణ-దోమ



మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడితే చట్టం ప్రకారం శిక్ష తప్పదని ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. మొదటిసారి పట్టుబడితే కౌన్సిలింగ్ ఇస్తామని, రెండోసారి పట్టుబడితే జైలుకు పంపుతామని హెచ్చరించారు. 18 ఏండ్లకు తక్కువగా ఉండి వాహనాలు నడిపినా, లైసెన్స్ లేకపోయినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-పరిగి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలోని కెఎంఆర్ నివాసంలో పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్ గ్రామం నుంచి పిఎసిఎస్ వైస్ చైర్మన్ యస్ భాస్కర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పాండు, గోపాల్ చారి, సత్యానందం, మల్లేష్ ,బిక్షపతి, రహీం, మాజీ సర్పంచ్ ఎం వెంకటయ్య, ఉప సర్పంచ్ ఎన్ చంద్రయ్య, రాయల వెంకటయ్య, ఎం వెంకటేష్, బుడ్డోల్ల శ్రీనివాస్, వార్డు మెంబర్స్ ప్రశాంత్, నరసింహులు, నరేష్, శ్రీనివాస్, రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా యువజన జనరల్ సెక్రెటరీ రాజీనామా

నవతెలంగాణ-కోట్‌పల్లి



వికారాబాద్ ఎన్నికల ఇన్‌చార్జి, చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా యువజన జనరల్ సెక్రటరీ పి. కృష్ణారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ పి.ప్రభాకర్ రెడ్డి, కోట్ పల్లి మండలం ఎన్కేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబర్స్ పి. భక్కారెడ్డి, పెద్ద గొల్ల సావిత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి, పి వెంకట్‌రెడ్డి, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కోట్‌పల్లి మండలాధ్యక్షులు సుందరి అనిల్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ రాంచంద్ర రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మండల రైతు బంధు అధ్యక్షుడు సత్యం, నాయకులు పాల్గొన్నారు.

ఆస్తులు కాపాడుకోవడానికి టికెట్లు కొంటున్నారు





- ఎన్ని కుట్రలు చేసినా పార్టీలోనే ఉంటాను
- నాకు ఎలాంటి ఎజెండాలు లేవు..ప్రజలే నా ఎజెండా
- పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-షాద్‌నగర్

ఆస్తులు కాపాడుకోవడానికి టికెట్లు కొంటున్నారని, ఐదు నుండి పది కోట్లిస్తే ఏ పార్టీ అయిన టికెట్ ఇస్తుంది, కానీ నేను బిజెపి పార్టీని నమ్ముకొని ఉన్నాను నన్ను పార్టీ మోసం చేసిందని పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని కుంట్ల రాంరెడ్డి గార్డెన్‌లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి భావోద్రేకంతో తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. బీజేపీ నన్ను మోసం చేసిందని, మరొక్కసారి పున రాలోచన చేయాలని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రతి ఎన్నికల్లో కార్యకర్తగా పనిచేశానని, నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీలో కలిశానని తెలిపారు. బీజేపీలో ఎన్ని కుట్రలు చేసిన, నేను పార్టీలోనే ఉన్నానని పార్టీ కోసం ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టిన నన్ను ఇప్పుడు పార్టీ దూరం పెట్టిందని అన్నారు. పార్టీనే కన్నతల్లిగా నమ్ముకున్నానని, అంతా నమ్మకంతో పని చేసిన నన్ను పార్టీ అధిష్టానం గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో అయినా షాద్‌నగర్‌లో బీజేపీని గెలిపించాలని అనుకున్నానని కానీ నాకు టికెట్ ఇవ్వలేదన్నారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటికే రూ. 27 కోట్లు ప్రజలకోసం ఖర్చు చేశానని, నా ఆస్తిలో సగభాగం ప్రజలకోసం ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నాకు ఎలాంటి జెండాలు లేవని నేను ఎవరి జెండాలు మోయనని, ప్రజలే నా ఎజెండా గా ప్రజల ముందుకు వస్తున్నానని వివరించారు. నేను పెట్టిన ప్రతి పైసా పేద వారికి ఖర్చు పెట్టనని, ఏ నాయకుని ముందు తలవంచలేదని అన్నారు. బీజేపీ పార్టీ పేరుతో పేద వారి మనస్సు గెలవడం తప్పా అని ప్రశ్నించారు. బీజేపీ పార్టీ ద్వారానే లైసెన్సులు, హెల్మెట్లు, చీరలు పంచడం తప్పా అని ప్రశ్నించారు. ప్రజల నుండి నన్ను వేరు చేయలేరని తెలిపారు. నేను షాద్ నగర్ ఎమ్మెల్యే అయితే నాకు వచ్చే జీతాన్ని సైతం అనాథ ఆశ్రమలకు ఇస్తానని తెలిపారు. కార్యకర్తలు ఎవ్వరు అధైర్య పడవద్దని, ప్రజల గుండె చప్పుడై మీ ముందుకు వస్తానని అన్నారు. ప్రతి కార్యకర్త కష్టాల్లో నేను తోడుగా ఉంటానని నన్ను ఆదరించి గెలిపించాలని పిలుపునిచ్చారు.

బీజేపీ పునరాలోచించి బి ఫారం విష్ణువర్ధన్ రెడ్డికి ఇవ్వాలి

కొండారెడ్డి పల్లి సర్పంచ్ పల్లె ఆనంద్

బీజేపీ పునరాలోచించి బి ఫారం విష్ణు వర్ధన్‌రెడ్డికి ఇవ్వాలి. షాద్‌నగర్‌లో బీజేపీని గెలిపించాలని తన శక్తి వంచన లేకుండా విష్ణువర్ధన్ రెడ్డి పని చేశారని అలాంటి వ్యక్తిని పక్కన పెట్టి వేరే వారికి టికెట్ ఇవ్వడం సరైన పద్ధతి కాదని అన్నారు. విష్ణు వర్ధన్ రెడ్డికి బి ఫారం ఇస్తే షాద్‌నగర్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని, అధిష్టానం ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. కార్యక్రమంలో కోడిచెర్ల సర్పంచ్ వెంకట్ రెడ్డి, మోహన్ సింగ్, సింగిల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, లష్కర్ నాయక్, ఆకుల ప్రదీప్, మల్చలం మురలి తదితరులు పాల్గొన్నారు.

నార్సింగిల్లో గ్యాస్ సిలిండర్‌పై అవగాహన

నవతెలంగాణ-గండిపేట్

మహిళలందరు గ్యాస్ సిలిండర్ పెలుడుపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలోని అత్తాపూర్ గ్యాస్ ఏజెంట్ నిర్వహాకులు ఆధ్వర్యంలో మహిళలకు గ్యాస్ పేలుడుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్యాస్ ఏజెంట్ నిర్వహకులు, ఆర్టీపీలు మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి గడ్డ బీఆర్ఎస్ అడ్డ



- బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్
- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి గడ్డ బీఆర్ఎస్ అడ్డ అని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు తాను నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన ఆయా పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పుకొచ్చారు.

శెట్టిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో జైపాల్ యాదవ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే జైపాల్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులగుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, ఎంపీటీసీ సభ్యులు నిట్ట మంగమ్మ నారాయణ, సరిత పంతు నాయక్, దోనాదుల కుమార్, రాంనుంతల సర్పంచ్ వడ్త్యావత్ సోనా శ్రీను నాయక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో ఇంటింటి ప్రచారం

కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్ రెడ్డి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.











బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ సీనియర్ నాయకులు

- మాజీ ఎంపీపీ మంకు ఇందిర

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టీడీపీకి ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన నియోజకవర్గ ఇన్‌చార్జి చింతకింది చక్రపాణి, మాజీ ఎంపీపీ మంకు ఇందిరా టీడీపీకి రాజీనామా చేశారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన వెంట పలువురు కార్యకర్తలు, నాయకులు వెళ్లారు. అదేవిధంగా దండుమైలారం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నంలోని ఎన్నికల కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. 2023లో జరుగుతున్న ఎన్నికలకు టీడీపీ దూరంగా ఉంటున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు చక్రపాణి తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎన్నికల అభ్యర్థిగా చింతకింది చక్రపాణి పోటీ చేస్తారని భావించారు. పార్టీ ఎన్నికలకు దూరంగా ఉన్న నేపథ్యంలో ఆయన పార్టీ మారెందుకు నిర్ణయించుకున్నారు. ఆ మేరకు మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 2వ వార్డుకి చెందిన మైనారిటీ నాయకులు, కార్యకర్తలు 50మంది స్వయంగా, స్వచ్ఛందంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. టీడీపీ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకుపోయేందుకు వారి సహకారం, ప్రోత్సాహం అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరుతుండటం వల్లనే అనేక పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. వారందరికీ పార్టీలో భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుందని చెప్పారు.

కాంగ్రెస్ విజయం ఖాయం



- రాజేంద్రనగర్ గడ్డపై బీఆర్ఎస్, బీజేపీని తరిమికొట్టాలి
- కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ గడ్డపై బీజేపీ, బీఆర్ఎస్ అధికార మిత్రమైన ఎంఐఎం పార్టీలను తరిమికొట్టాలని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. శుక్రవారం గండిపేట్ మండలాధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, యువత పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అభ్యర్థిని



కలిసి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తామని హామీచ్చారు. నార్సింగి కాంగ్రెస్ మున్సిపల్ కార్యదర్శి మైలారం ప్రదీఫ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీకి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ చేస్తున్న ఎన్నికల మోసాలను నమ్మవద్దన్నారు. 9 ఏండ్ల కాలంలో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. మాయమాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో రాష్ట్రంల్లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలను ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. కార్యక్రమంల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్, కార్యదర్శి మైలారం ప్రదీఫ్‌కుమార్, నాయకులు, యువకులు తదిరుతులు పాల్గొన్నారు.

ఆమనగల్ ముద్దు బిడ్డను ఆశీర్వదించండి



- బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి
- ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ ముద్దు బిడ్డనైన తనను ఒకసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తూజపల్లి, విఠాయిపల్లి, చంద్రాయన్‌పల్లి తాండాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ గత 35 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేస్తున్న తనను ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని వేడుకున్నారు. గతంలో రెండుసార్లు అతి



తక్కువ ఓట్లతో ఓటమి పాలైన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు వెళ్లిన ఆచారిని స్థానిక మహిళలు మంగళ హారతులతో బతుకమ్మలు ఆడుతూ ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఆమనగల్‌తో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆచారి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్, మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య, బీజేపీ తాలూకా కోకన్వీనర్ గోరటి నర్సింహ, కౌన్సిలర్లు సుజాత రాములు, చెక్కల లక్ష్మణ్, విక్రమ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కండే సాయి కుమార్, బీజేపీ అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, శ్రీకాంత్ సింగ్, జనిగెల గిరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచండి

- బీఆర్ఎస్ యువ నాయకులు మురళి యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్

కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుచాలని, మరొక్కసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ యువ నాయకులు మురళి యాదవ్ అన్నారు.శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని విశ్వనాథ్ పూర్, చెరుకు పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మురళి యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని అన్నారు.మళ్ళీ అధికారంలోకి వస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, రామకృష్ణ, కృష్ణయ్య పాల్గొన్నారు.



ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై అంజయ్య యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

తెలంగాణ రాష్ట్రంలో ఏదో అభివృద్ధి సాధిస్తామంటూ కల్లిబొల్లి కబుర్లు చెబుతూ మోసపూరిత హామీలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలు పార్టీలు ఆ పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలలో అభివృద్ధి ఏరీతిలో ఉందో ప్రజలు గమనించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై అంజయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని సంగెం, పుట్టోనిగూడ, వేముల్ నర్వ, చింతకుంటపల్లి, సుందరాపురం,కాకునూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమంలో అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతికి ఇస్తే మరోసారి ఆగమవుతామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనక్సలైట్ల రాజ్యం ఏర్పడుతుందని, ప్రజలందరూ అందాకారంలో మగ్గాల్సిందేనని కాంగ్రెస్ నాయకులు, ఆంధ్ర పాలకులు ఎద్దేవ చేశారు కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది ప్రజల సంక్షేమంకోసమేనని తెలిపారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందేవిధంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టడమే ఇందుకు నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు విద్యుత్తు నీళ్లు లేక గోసపడ్డామని కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరిగినట్లు పేర్కొన్నారు.గ్రామాలలో తాగునీరు లేక ప్రజలు అవస్థలు పడ్డారని వాటిని దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామన్నారు. ఈసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ప్రతి ఒక్కరికి ఉచితంగా ఐదు లక్షల రూపాయల బీమాను కల్పించడంతోపాటు 400 రూపాయలకి గ్యాస్ సిలిండర్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బిశ్వా కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, నాయకులు లక్ష్మి నారాయణ గౌడ్, నారాయణరెడ్డి,జగదీశ్వర్ గౌడ్,గోపాల్ రెడ్డి,రేణుకా జంగయ్య,అనురాధ పర్వత రెడ్డి,నరసింహ,జనార్దన్ రెడ్డి,రమేష్ గౌడ్, శ్రీనివాస్, రమేష్, రాఘవేందర్, వాసు, సత్యం, మల్లేష్, సురేష్, వెంకటయ్య, అశోక్, పోచమ్మని పార్వతమ్మ, రమేష్, రాములు నాయక్, యరం శేఖర్ రెడ్డి, లక్ష్మమ్మ, రమేష్ గౌడ్, సీమల శ్రీనివాస్ ,జగన్ నాయక్,టేకుల కోటేశ్వర్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ

కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

- ఒక్క ఇల్లు కూడా ఇవ్వని ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు అండగా ఉండాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి, ప్రచారం చేపట్టారు. పాత తాండూర్, బసన్నపేట, గంజీ గాంధీ చౌక్, భద్రేశ్వర మందిరం వరకూ కాంగ్రెస్ కార్యకర్తలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల మేనిఫెస్టోతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదనీ, నియోజకవర్గంలో ఏ ఒక్కరికీ కూడా ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీ పథకాలపై సంతకం చేసి, అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళాలీడర్ మాధవి, సౌజన్య ముషీరాబాద్ సర్పంచ్ మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి కల్వ సుజాత, డిసిసి బీమాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి. నాయకులు బాల్ రెడ్డి, అబ్దుల్ అమీర్, రజాక్, సౌజన్య, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి గెలిపించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంగోతు రాజునాయక్





నవతెలంగాణ-మహేశ్వరం

అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించి గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నందుపల్లి, నాగారం, మహేశ్వరం, తుమ్మలూరు గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజక వర్గాన్ని రూ.వేల కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత సబితమ్మకే దక్కుతోందన్నారు.అభివృద్ధి నినాదంతో ముందుకు వెళ్లుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోషియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి, నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ పొల్కం బాలయ్య, ఉపసర్పంచ్ కటికెల శ్రీహరి, నాయకులు బండారు లింగం, మంత్రి రాజేశ్, అంబయ్య యాదవ్, సుదాకర్‌రెడ్డి, క్రిష్ణయాదవ్, కటికెల శ్రీనివాస్, బి. జంగయ్య పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో గులాబీ గెలుపును ఎవరూ ఆపలేరు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- జోరుగా బీఆర్ఎస్‌లో చేరికల పర్వం



నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గులాబీ గెలుపును ఎవరూ ఆపలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ధ, మాల్, కొత్తపల్లి గ్రామాల నుండి దాదాపు 380 మందికి పైగా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం వారికి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో గులాబీ జెండాకు మద్దతు పెరుగుతుందన్నారు. నాలుగోసారి తాను ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. ఎన్నాడు ప్రజల సమస్యలు పట్టించుకోనికాంగ్రెస్ అభ్యర్థి, ఎం ఓరగపెడతారని విమర్శించారు. 15 ఏండ్లుగా తాను ఎమ్మెల్యేగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో రోడ్లు, డ్రయినేజీ నిర్మాణ పనులు చేపట్టి, పచ్చదనం పరిశుభ్రత పాటించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి తనకు విశేష స్పందన వస్తుందన్నారు. హస్తం మునిగిపోయే నావా అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి, సర్పంచులు ఎండి హబీబుద్దీన్, నాయకులు ఎండి సుభాన్, బీఆర్ఎస్‌లో చేరారు.

ఎమ్మెల్యేగా పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి







- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యేగా పైలట్ రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపించండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి

నవతెలంగాణ-తాండూరు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరులో అభివృద్ధి చూసి ఆశీర్వదించండి అని ఎమ్మెల్యే సతీమణి ఆర్తిరెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం తాండూరు పట్టనంలోని 32వ వార్డులో ఆమె స్థానిక ప్రజాప్రతినిధిలు, నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని మహిళలకు బీఆర్ఎస్ పథకాలు వివరించారు. పార్టీ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మవద్దని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని వివరించారు. ఆయనకు మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీప నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గద్దె వీణశ్రీనివాస్ చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ, కౌన్సిలర్లు నరుకుల సింధుజనరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు నరుకుల నరేందర్‌గౌడ్, పటేల్ కరుణాకర్, సిద్ధలింగం, ప్రభు లింగం, సడిగి భద్రన్న, సంపత్, సంగమేశ్వర్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ టైలర్, యువజన విభాగం మహిళా నాయకులు పటేల్ సుప్రీత, అనిత రమేష్, నిర్మల, వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వలస పక్షులకు అవకాశం ఇవ్వొద్దు

- రెండేండ్లలోనే రూ.16 వందల 80 కోట్లు తీసుకొచ్చి చరిత్ర సృష్టించా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

తాండూరు ప్రజలు వలస పక్షులకు అవకాశం ఇవ్వొద్దని, తాండూరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని మెట్రో ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 ఏండ్లలో ఎవ్వరూ చేయని విధంగా కేవలం రెండేండ్లలోనే 16 వందల 80 కోట్ల రూపాయలు తీసుకొచ్చి చరిత్ర సృష్టించిన ఘనత తనకే దక్కుతోందన్నారు. గతంలో తాను ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చినట్టు వివరించరారు. ఒకప్పుడు తాండూరు ఎట్లా ఉండే.. ఇప్పుడు ఎట్లా ఉందని ప్రజలు గుర్తించాలన్నారు. తాండూరు అభివృద్ధే తన లక్ష్యమని, మరోసారి ఆశీర్వదించండి ఇంతకు మించిన అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో బంపర్ మెజార్టీతో గెలిచి, తాండూరు సత్తా చాటుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తాండూరు పట్టణ అధ్యక్షుడు నయీం, అప్పు తోపాటు పలువురు కౌన్సిలర్లు, సీనియర్ లీడర్లు, యండ్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ ఓటమి ఖాయం

- మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ గౌర నరసింహ, మాజీ ఎంపీటీసీ కొంగర జంగయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల నరసింహ, గోరిగే బీరప్ప, కొమ్ము యాదయ్య, రామకృష్ణతోపాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పూర్తిగా విఫలమ య్యారని విమర్శించారు. అందుకే ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు.

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని మరవద్దు

- మాజీ సర్పంచ్ జిల్లా శోభ రాములు



నవతెలంగాణ-యాచారం

ప్రజలంతా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని మరువద్దని మాజీ సర్పంచ్ జిల్లా శోభారాములు అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధి లోని నల్లవెల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. సంక్షేమ పథకాలతో గ్రామాల్లో ప్రతీ కుటుంబం లబ్ది పొందిందని తెలియజేశారు. నాలుగోసారి ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి గౌడ్, కాసాని రవి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

యువతకు కారు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ



నవతెలంగాణ - మాడ్గుల

మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ బ్లాక్ వాయిస్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా యువతకు కార్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని సంస్థ తెలంగాణ అధ్యక్షుడు గోవింద్ శ్రీధర్ జెండా ఊపి ప్రారంభించారు. బడుగు, బలహీన పేద వర్గాల యువతకు కారు డ్రైవింగ్ అందుబాటులో ఉంచడమే కార్యక్రమ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్లాక్ వాయిస్ వాలంటీర్స్ పల్లేటి వరుణ్, దినేష్, శివలీల, ఎమ్మె చింటూ, వరికుప్పల శివ, ప్రవీణ్, అజయ్, అల్లి శ్రీశైలం, బడిక శివ, సాయిగౌడ్ పాల్గొన్నారు.

మహేశ్వరం అభివృద్ధికి ఎనలేని కృషి



- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గం ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశామని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండలం సార్లరావులపల్లి, చిప్పలపల్లి గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్, నియోజకవర్గ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మీనరసింహ్మారెడ్డి, చిప్పలపల్లి గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ సామినేటి బాలకృష్ణ, ఎంపీటీసీ లలిత కుమార్, రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పొట్టి అరుణకుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

మాజీ సర్పంచ్ ఎర్ర సాయిలు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఎర్ర బాల రాజు, బీజేపీ మాజీ వార్డ్ సభ్యులు కాలేశం సీనియర్ నాయకులు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి సబితమ్మ గులాబీ పార్టీలోకి ఆహ్వానించారు.

'కల్వకుర్తి అభివృద్ధి కసిరెడ్డితోనే సాధ్యం'





నవతెలంగాణ-తలకొండపల్లి

కల్వకుర్తి అభివృద్ధి కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితోనే సాధ్యం అని ఆయన సతీమణి మాధవిరెడ్డి అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకు లు భగవాన్ రెడ్డిలు మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ సునీత సుదర్శన్‌రెడ్డి, వెల్జాల్ ఎంపీటీసీ అంబాజీ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి శర్మ, పెద్దూరు తండా ఎంపీటీసీ రఘు, నాయకులు శీను, అంజయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సైలెంట్ ఓట్లు బీఆర్ఎస్ వైపే..

- కేటీఆర్ సభను విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి



నవతెలంగాణ - మాడ్గుల

కల్వకుర్తి నియోజకవర్గంలో సైలెంట్‌గా ఉన్న ఓటర్లు రైతులు, పెన్షన్ దారులు, మహిళలు యువత బీఆర్ఎస్ వైపే ఉన్నారని కల్వకుర్తిలో మళ్లీ జైపాల్ యా దవ్ 20వేల మెజార్టీతో గెలవడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని జరుపుల తండా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీ టీసీలతో కలిసి ఆయన మాట్లాడారు. మాడుగులలో కాంగ్రెస్‌కు పదివేల మెజారిటీ వస్తుందని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో ఎంపీటీసీలు గ్యార వెంకటయ్య సర్పం చులు కొసిరెడ్డి యాదిరెడ్డి, హీరా దేవి జైపాల్ నాయక్, పోలే కళా యాదయ్య, ఆదిమల్ల పద్మ శ్రీను, వసు రామ్ నాయక్, నరేందర్ నాయక్, దశరథ నాయక్, అశోక్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

5న కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

ఈ నెల 5న ఆమనగల్‌లో పట్టణ కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని జైపాల్‌రెడ్డి కోరారు. మండలంలోని 10వేల మందికి తగ్గకుండా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'మాదాసి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వొద్దు'



నవతెలంగాణ-షాద్ నగర్

మాదాసి కురువలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకూడదని ఫరూఖ్ నగర్ మండల డిప్యూటీ తహసీల్దార్‌కు అఖిల భారత ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సంఘం నేతలు వినతిపత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో ఎం.జనార్దన్, సింగపాగ జంగయ్య, టెలిఫోన్ వెంకటయ్య, కాశన్న, అర్జునప్ప, రామచంద్రయ్య, చెన్నగళ్ళ క్రాంతికుమార్, ఆవుల పెంటయ్య, శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలి'



నవతెలంగాణ-మాడ్గుల

ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారం లోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, పార్టీ కల్వకుర్తి ఎన్నికల ఇన్‌చార్జి గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మాడ్గులంలోని నాగిళ్ల, ఫిరోజ్‌నగర్, కొర్ర తండా, కొట్టగాని తండా, గుడి తండాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, సర్పంచులు రమేష్ రెడ్డి, అంబల జంగయ్య గౌడ్, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సురమల్ల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ట్రస్ట్ ద్వారా ఆడపడుచుల వివాహానికి కానుక

నవతెలంగాణ-మొయినాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా గ్రామంలో జరిగే ప్రతి ఆడపడుచు వివాహానికి తన వంతు సాయంగా రూ.30 వేలు అంద జేసినట్టు రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బసగళ్ల వినీత కరుణాకర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం రెడ్డిపల్లి గ్రామంలో చాకలి బుచ్చయ్య రాములమ్మ కు మార్తె ప్రవళిక, శివకుమార్ వధూవరుల వివా హం జరిగింది. వీరికి రూ.30వేల చెక్కును అం దజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్య క్షుడు మధుసూదన్ రెడ్డి, అంజయ్య, శ్రీరాములు, రాఘవరెడ్డి, యాదయ్య, శ్రీధర్, గోవర్ధన్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికే మా మద్దతు

- 30 వేల మెజార్టీతో పైలట్ గెలవడం ఖాయం
- యువ ఎమ్మెల్యేకు తాండూరు ప్రజలు అండగా ఉండాలి
- తెలంగాణ ఉద్యమకారులు ముజీబ్ ఖాన్, వీరమని



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డికే మా మద్దతు ఉంటుందని తెలంగాణ ఉద్యమకారులు ముజీబ్ ఖాన్ వీరమనీలు అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో బయట వ్యక్తులకు అవకాశం ఇవ్వొద్దన్నారు. కాంగ్రెస్ ఇస్తామన్న హామీలు ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. తాండూరు నియోజకవర్గంలో 80శాతం మంది మైనార్టీలు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వైపే ఉన్నారని స్పష్టం చేశారు. తాండూరు ప్రజలందరూ ఎమ్మెల్యేకు మద్దతును తెలియజేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి 30 వేల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని రామదుగ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని మెగ్య తండా, బొడియ తండా , కొల్ బాయి తండాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 30 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే హైదరాబాద్‌లోని తన నివాసంలో వారికి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లో చేరిన 10వ వార్డు కౌన్సిలర్ రత్నమాల నర్సింలు



నవతెలంగాణ-తాండూరు

కాంగ్రెస్ గెలుపునకు అందరూ సహకరించాలని ఆ పార్టీ తాండూర్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి కోరారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని పదోవ వార్డు కౌన్సిలర్ రత్నమాలనరసింహులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ కౌన్సిలర్ రత్నమాల నర్సింలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నిర్లక్ష్యంతోనే తాండూర్ అబివృద్ధికి నోచుకోలేదన్నారు. గ్రూపు తగాదాలతో మున్సిపల్‌లో అభివృద్ధికి అడ్డుపడ్డారన్నారు. బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కల్వ సుజాత, నాయకులు నీరజ బాల్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్‌ను ఆశీర్వదించాలి

- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లాపురం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తలకొండపల్లి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బైపాల్‌యాదవ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీపీ ఉప్పల వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లాపురం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలో ప్రజలు తమకు అపూర్వ స్వాగతం పలికారని, మీ ప్రేమ అభిమానులకు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడమటి తండా, చెన్నారం గ్రామంలో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్‌ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజల కోసం ఆలోచన చేసే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలువాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవనీ, కుర్చీ కోసం కొట్లాడే నాయకులకు ప్రజలను పట్టించుకునేంత సమయం ఉంటుందా అని ఎద్దేవా చేశారు. డబ్బులు ఇస్తే జనం ఓటేస్తారా, ఎక్కడినుంచో గిప్పుడొచ్చి ఓట్లేయమంటే కాంగ్రెస్‌కు ఓటు వేయరని విమర్శించారు. ప్రజల గురించి నిత్యం ఆలోచించే సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌తోనే భారతదేశం అభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమన్నారు. మహిళల కష్టాలు తీర్చడం కోసం మిషన్ భగీరథద్వారా ఇంటింటికీ తాగు నీరు, అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నామన్నారు. అన్ని రంగాల్లో అభి వృద్ధి చేసినట్లు తెలిపారు. చెన్నారం గ్రామంలో కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణ పనులు చేపట్టినట్టు వివరిం చారు. ప్రజలందరూ బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, స్థానిక సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, సర్పంచులు బుజ్జి కృష్ణ నాయక్, అలివేలు జిర్యానాయక్, శంకర్ రెడ్డి, కిష్టమ్మ. శేఖర్ యాదవ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, వివిధ గ్రామాల ఎంపీటీసీ లు సింగిల్ విండో డైరెక్టర్ లు, ఉప సర్పంచ్ లు, నాయకులు నరోత్తం రెడ్డి, బత్తుల కుమార్, పాండు నాయక్, రమేష్ నాయక్, ఎస్ శేఖర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- రైతులను పట్టించుకోని కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కు లేదు
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లి, జడ్పీటీసీ సభ్యులు, ప్రమోదిని దేవి,
- తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్



నవతెలంగాణ-యాలాల

బీఆర్ఎస్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు అయ్యాయనీ, మరింత అభివృద్ధి కోసం తన బిడ్డ పైలట్ రోహిత్ రెడ్డిని మరోసారి బంపర్ మెజార్టీతో ఆశీర్వదించాలని వికారాబాద్ జడ్పీటీసీ సభ్యులు ప్రమోదిని దేవి అన్నారు. శుక్రవారం మండలంలోని ముద్దాయిపేట్, తుప్పర్ల గడ్డతండా, సంగాయిగుట్టతండాలో తాండూర్ ఏఎంసీ మాజీ చైర్మెన్ విట్టల్ నాయక్, స్థానిక నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారికి ఓటు అడిగే హక్కు కూడా లేదన్నారు. ప్రజల ఆశీర్వాదమే పైలెట్‌కు బలమన్నారు. వెనుకబడిన యాలాల మండలాన్ని గ్రామ గ్రామానికి అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ పైలెట్ రోహిత్‌రెడ్డికి ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, లలితా రెడ్యానాయక్, ఏఎంసీ డైరెక్టర్ జె శ్రీనివాస్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, మహిళా నాయకురాలు శకుంతల, ఉప సర్పంచ్ కిషన్ నాయక్, నాయకులు, కార్యకర్తలు,మహిళలు, నారాయణ, రవీందర్, సిద్దేశ్వర్, రాము నాయక్, గోపాల్ నాయక్, పాల్గొన్నారు.



అధికారుల మౌనంలో అంతర్యమేమి..

- ఇరిగేషన్ అధికారులు అందించిన ఆర్డర్ కాపీమాయం
- ఇరిగేషన్, పంచాయతీ అధికారులు వీడనీ మౌనం..

నవతెలంగాణ-మొయినాబాద్

మొయినాబాద్ మండలంలోని తోలుకట్ట గ్రామంలోని జాలివుడ్ వెంచర్‌లో సర్వే నెంబర్ 214లో అక్రమ కట్టడాలు చేపడుతున్నారని గతంలో పంచాయతీ అధికారి శ్రీకాంత్ తన ఆధ్వర్యంలో ఆ నిర్మాణాలను నేలమట్టం చేశారు. కానీ ఇప్పుడు నిర్మాణాలపై ప్రేమ ఎందుకు కలిగిందేమో గాని ఆ నిర్మాణల ప్రస్తావన వస్తే శివలెత్తిపోతున్నారు. ఇంతలో ఆ ప్రవర్తన కరణాలేమని అంతు చిక్కడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదేమని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తే ఉంచాలన్న కూల్చేయాలన్నా నా ఇష్టమని మొనార్క్ లా సమాధానం చెబుతున్నారు. గతంలో ఇరిగేషన్ అధికారులు నోటీసులు అందించిన వెంటనే కూల్చివేతలు చేసిన పంచాయతీ అధికారి ఇప్పుడు ఇంతలా ఎందుకు జంకుతున్నారు ఆయనకే తెలియాలని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇరిగేషన్ అధికారులు అందించిన ఆర్డర్ కాపీ చూపాలని కోరితే ఆర్డర్ కాపీ లేదు పోయిందని సమాధానం చెబుతున్నారు. ఇలా పొంతల్లేని సమాధానాలు చెబితే ఎలా అని ప్రశ్నిస్తే గ్రామపంచాయతీలోకి వచ్చి చూడండి..ఏ భయపడుతున్నారా అని ప్రశ్నిస్తున్నాడు. ఓ పంచాయతీ కార్యదర్శి నిర్మాణం గురించి అడిగితే ఎందుకు ఇంతగా నిర్మాణంపై ప్రేమ చూపిస్తున్నాడో ఎవరికీ అంత చిక్కడం లేదని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.